శ్రీ



ధార్మికోల్లాసిని



నిర్వచనకావ్యము.

ఇది,

నాదెళ్ల పురుషోత్తమకవి

ప్రణీతము.



చెల్లాలక్ష్మీనృసింహశాస్త్రిగారి

ఆర్యానందముద్రాక్షరశాలయందు


ముద్రింపఁబడియె.

మచిలీపట్టణము.

1917

వెల అర్ధరూపాయి.

పీ ఠి క.





బృందావనపురవాసియయిన తమ్మన పిచ్చయ్యయను ధార్మికవైశ్యవర్యుఁడు తన యిండ్లును నగలును రొక్కమును సుమారుగ నరువదివేల రూపాయల యాస్తిని బహువిధధర్మములకు వినియోగపడు నట్లేర్పాటుచేసి యాచంద్రార్కఖ్యాతిని వహించినాఁడు. ఇందుండు దినిగల విల్లంతయు ముందుగఁ జదువువారికి విషయము విశదపడును. విల్లులోని యెగ్జిక్యూటర్సులో లక్ష్మీకాంతయ్యగారిపుడులేరు. అధర్తీకిగా నేనున్నందున నాకెందు సంబంధము కలిగినది. తక్కిన వివరమంతయును గ్రంథమున విశదీకరింపఁబడియున్నది. అట్టి విల్లులోని తక్కిన యెగ్జిక్యూటర్లు వచ్చి ముందుగ ననుగలసికొన్నవాఁడు విషయము చెప్పుటయేకాక పిచ్చయ్య విల్లుకాపియొకటి నాకిచ్చి యున్నందున నారాత్రియే నేనదిసాకల్యముగాఁ జదివితిని. దానినిదగిన పీఠికతోఁ బ్రకటింపఁజేయుద మనియు నదిలోకోపకారకమును బహుసుజన తోరకమునుగాఁ గలదనియు నాయందలంపు పొడమెను. ధర్మకార్యముల వివరములనారసినకొలఁదినవి సత్సంతానములం దెన్నికఁగన్నవగుటచేనట్టి వానిలో మిగులఁబ్రశస్తమయి శిలముగానిదగు కృతియొకటి పిచ్చయ్యపేర నుండుట యుక్తమనిపించె. నేనె కవినైనను గ్రంథములనేకములు వ్రాసియున్నవాఁడయి న్నియు నీశ్వరార్పణ మొనర్చితినే కాని నరకృతులిచ్చి ధనమార్జించి నలవాటుపడ బడ్డవాఁడఁగానుగాన ఆపనియింకొక్క యర్హకవీశ్వరునిచేఁజేయించి ధర్ములోనుండియే నతని సత్కరింపఁజేయింతమాయని కొంటిని గాని అట్టిగ్రంథాలు కాఁగానె బాగు గాఁబోగదు మ వ్రాయనగు లెక్కనుబడి బృందావనపుర పోషములందు బృందావనపురంగ్రములు విహారింతు గనియుఁ దత్పౌరపుత్రికనోత్తములు పరశురామునికి గండగ త్రిగవ్వేయుదురనియుఁ గథాగంధముచేసి పిచ్చయ్య ఇంద్రునిచ్చి చంద్రుఁజంపఁగొట్టి సూర్యుంబొక్కించి మన్మథునంటఁ గలిపెనను చుఁ గథానాయకాభి వర్ణనముం జేయుటెంతొ గాని కాలానుగుణమగు రుచికఁ దగునట్లు వ్రాయలేమొయనియు నింతకునేదేనొక కథను పిచ్చయ్యకు వినిపించుచు దీవించునట్లువ్రాసి యదియు, కృతిలక్షణము పొమ్మందురేమో యనియుం నేమియుం దోఁపక చాలకాలమూరకుంటిని. ఇట్లుండ నాకును తమ్మన రామకృష్ణయ్యగారికిని గలిసిన స్నేహానుబంధము వినయమంతయు నిట్లునూర్చినదయినది. ఇతరము ముఖ్యకారణముగానేన యూహనినిట్లు పూనుకొన్నాఁడను. నా యట్టివాఁడను వ్రాసిన జగుటచే

నిందు స్తోత్ర పాఠములు కాన్పించుటకు వీలునులేదు. ఉండుననియనను రాదు. ఇంక నిందుండునది యంతయుం గేవల యథార్థమె. ఇందెట నేని గుణాభివర్ణనముండు ప్రస్తా వేనిం గాంచి నేం బొంగడితినని పొరపడక అదట్లుండక తప్పదనికనంబఱచిన ప్రబలశాస్త్రనిద ర్శనమును దెలిసినిజమెఱింగి పొగడ్త కాదనియు యథార్థమేయనియు బాగుగా గమ నింతురుగాక. ఒక్కొక్కెడ దోషాభివర్ణనముం జేసియున్నగి కన్న వృద్దైనని దంతయు యథార్థబోధకెయనితోఁ పనివాయందురా? ఈ కావ్యము నైసర్గికసల్లక్షణ విరాజమాన యగు కన్యకవలె శోభిల్లుచున్నదనవలె. పెట్టుకొన్న నగల్ట్టులేవు. ఇప్పుడవి యెవరికిని గిట్టవుగదా! ఈపచ్చయ చారిత్రము పురందరదాసాటల సత్కృతులవలె నొకవారికథగా సయితము గానంబడవచ్చునని నానమ్మకము. ఇదియిప్పటికిట్టు ప్రత్యేకకథగా వ్రాయ టయె తగునని వ్రాసితి. మూడాశ్వాసములుగాఁ జేయఁబడవలసినంత పెద్దపుస్తకమయి నను నేనెవరి మెప్పునకో పాటుపడువాఁడంగాను గాన డాంబులు చూసనొల్లక దీనిని స్వే కాశ్వాస గ్రంథముగనెయుంచినాఁడను. సరసులారా! సాగనుంగనిపట్టుఁడు. ధార్మికు లారా! మర్మమారయుఁడు. ఈగ్రంథము నొక్కొక్కెడ బీదలకు విక్రయించినను ధనికు లకు మాత్రము తగువిలువెంబడి నుచితముగానే యందఁజేయుదమనిగట్టిపట్టుదలయున్నగి ఇట్టి పూనిక్కకెఁగలగుట్టు ఆలోచించువారికి దృష్టియగును. నాయాశకు భగవత్సహాయ ముండెడుఁ గావుత.

15 - 7 - 17
జగన్నాథపురము.

నావెల్ల పురుషోత్తమ దాసు,
గ్రంథకర్త.





శ్రీ మేధాదక్షిణామూర్తయేనమః.

ధార్మికోల్లాసిని.



కం. శ్రీమహితధర్మనిరతా, సామప్రియసామజారి సాదరభావా
కామహరాకలుషాపహా, నామానగరేశ దక్షిణామూర్తి శివా. 1

మత్తకోకిల.

శ్రీనరాంబుజ సంభవామర శేఖరాది సమర్చితా
పావనామల సత్క-థారిపు భంజనాముని సేవితా
తానకీన సుధామృదూక్తుల ధర్మశాస్త్రములాప్తులం
గాసంగా భువిలో నొసంగిన కన్యకా పరమేశ్వరీ. 2

తే-గీ. జగములకుఁ దల్లిదండ్రులు సకలమూని
హృద్యమౌ వాసుని నిగమాంత విదిత యశులు
కీర్తిమీఱిన పేరుఁ జేజర్ల
నెప్పుడును పార్వతీ పరమేశులార. 3

సీ. రసికులౌ మీరు పురాణదంపతులరు
మీపాదభక్తిలో నెప్పుఁగన్న
వరకవి నామళ్ల పురుషోత్తముఁడ నేను
తెలుఁగున హిందీని సలుపఁగాఁ గల్గి
నాటకాలును వేసు సత్ప్రబంధము
లక్షీనప్పు నా పదాలు మఱియు
బాలురు సదివిన తెలుగు బహువిధ
కావ్యములు గ్రాసి నిరుపమంబు ప్రజలను

తే-గీ, బుధవిధేయుని సంచికల్పది పదములును,
మొదలుగాఁగల విరచించి మున్ను మీకు
సమర్పణము చేసితి నిదిమీ యాస్తుచరిత,
మెప్పుగ వినుపించు జనసభ కంపుఁ గుడు. 4

శా. హిందూదేశము సర్వసంపదలు హాయింబొందు చుండంగనే
చందంబేర్పడి వన్నె కెక్కె భువిలో సాదృశ్యమే లేనిదై
యందంబైతగు దక్షిణార్థమున నేనాంధ్రావనీ మండలం
బందున్వాసిగ లట్టిదాటజను లెంతో స్వర్గతుల్యంబుగన్.

సీ. విష్ణురూపిణియగు కృష్ణామహానది
విపులపుణ్యోదయముగ నెలయు నెచట
గౌతమర్షీంద్రుఁడు గంగఁదేనెచ్చోట
సప్తగోదావరీ శాఖలమరు
అటుపినాకినులునింకిటువంశధారాను
లెచ్చటఁ బ్రవహించు నెప్పుగాను
త్రినగత్రిలింగంబు లనువుగా నెచటికి
ముక్కోణములహస్తము లక్క సమము

తే.గీ. మున్ను మీరలు వెలసినమున్నతిఁగని,
యున్న పెనుగొండ పురమేడ వన్నెగఁ దగు
నదియె యీయాంధ్రదేశమిం దనుపమాన,
తీర్థములు క్షేత్రములు నెన్నో తేజరిల్లు.

సీ. రాజరాజనరేంద్ర భూజాని ముఖ్యులు
నలకవిత్రయ మేడ నవతరించె
ఆకృష్ణదేవరాయాదిసత్ప్రభువులు
నష్టదిగ్గజము లెందవతరించె
అనువేమరెడ్డి ముఖ్యావనీనాయకు
లల్లశ్రీనాథుఁ డెందవతరించె
పటుప్రసిద్ధులయిన భాస్కరు పోతన్న
యాభీమకవియు నెం దవతరించె

తే.గీ. విశ్రుతజ్ఞాని ఘనమాని వేమయోగి,
వేంకటాద్రి యప్పారావు నంకినీఁడు
మున్ను గాఁగల దాతలుత్పన్న మయిన,
మహితభాగంబు మనయాంధ్ర మండలంబు.

తే-గీ. కావ్యపంచకమునకు వ్యాఖ్యానకర్త,
యైనకోలచిన పెద్దిభట్లాసు సర్గ
బ్రహ్మయార్యుండు బులుసు పాపయ్యశాస్త్రి,
రాణనొప్పారిరీయాంధ్ర రాష్ట్రమందె. 8

ఆ. రామదాసనామ రాజితగోపాఖ్య, ఘనుఁడునిష్ఠల ప్రకాశయోగి
త్యాగరాజముఖ్యులైనభక్తాగ్రగణ్యు,లహిమెలంగిరాంధ్రరాజ్యముననె.

సీ. ఘనవిశేషామర కావ్యనిర్మాతయై
నట్టిమామిడి వేంకటార్య కవియు
క్షమిధనపాల రాజన్నయుం గొడిసెల
రామన్న ముఖభక్త రాజిమఱియు
ఐచ్చురామేశము పైడాకుఁగొత్పన్న
వేంకనాదులు దాతృ వితతియుంక
రాజకీయోద్యోగి ప్రాజ్ఞుండు నుసమర్థ
రంగయ్యశ్రేష్ఠి పురందరుండు

తే-గీ. మఱియుబహువిధ దేవతా మందిరములు,
బ్రాహ్మణాగార ములుధర్మ భవనములును
గొప్పచెరువులు బావులు నొప్పఁజేసి,
మెప్పుఁగనునట్టి ధర్మాత్మ లెప్పుడుండ్రు. 10

కం. మునులైనబుధులుధార్మిక, జనులైనమహాత్ములార్యసంతతిలోఁబా
వనులైనప్రాజ్ఞులెన్నఁగ, ఘనులైనరసజ్ఞులిందె కలిగిరికాదే. 11

ఉ. పావనవాహినుల్నిగుల భవ్యములైతగు క్షేత్రతీర్థము
ల్వావిరిగాఁగలట్టిది దివంబునుమించిన మించునన్న బ
ల్ఠీవినిగాంచినట్టిదిక డిందివిశాలము కల్గినట్టిదీ
తావు తెలుంగు భూమియిట ధన్యులుమాన్యుల గణ్యులొప్పరే. 12

సీ. వేదాంతులాయిందు వేలకొలందులు
శాస్త్రజ్ఞులు సహస్ర శతపరిమితి
ఘనపాఠులెన్న లక్షలుజటావల్లభు
లఖ్లవేదవిదులు కోట్లకొలఁది

కవిశిఖామణులును గాయకవర్యులు
దైవజ్ఞవరులు వందలుగఁగలరు
చేతిపనుల యందు ఖ్యాతిని గన్నారు
ఘనవైద్యులున్నారు గాదె వేలు

తే-గీ. రాజకీయభాష రాణనందినవారు,
న్యాయవాది ముఖ్య నామవరులు
ఎన్నికైన యెన్నొ విన్నాణముల నేర్పుఁ,
గన్నవారుకోటు లున్నవారు. 13

చ. వరగుణులిట్లసంఖ్యలుగ వర్ణితులైమను పుంచునుండిభూ
వరులదయా విశేషమున వాసియుఁగాంచి రటంచుఁజెప్పెడి
న్విరివిగనున్న మాన్యములు వృత్తులుకంద్రికలగ్రహారముల్
స్థిరముగనున్నదీ తెలుఁగు దేశపుఁబొందిక యెల్లకాలముక్. 14

తే-గీ. కాలమునుబట్టి సంఘసంస్కర్తలమని,
వెడలకొందఱు పనిచేసి విసిగిరోసి
తొంటిదగుతమ మతమునె యంటియుంద్రు,
తేమగలనేల నిప్పట్లు చెప్పరిట్లు? 15

కం. భరియింతురుగురువరులను, జరియింతురు వేదవిహిత సద్ధర్మములఁ
స్థిరియింతురుబిరుదములను, మెఱయింతురు నైజకీర్తి మేదినినాంధ్రుల్.

తే-గీ. ఇట్టియాంధ్రాళి మొలఁగెడి పట్టులందుఁ,
బట్టుగలతావులౌకకొన్ని పరగుచుండు
నందుఁగృష్ణామహానది యబ్ధిఁజేరఁ,
జేరువైన కొలందిని శ్రేష్ఠమగును. 17

మ. అలదేశంబునకీమకాఁగలది బ్రహ్మాండంబులం బెచ్చటం
గలదంచుస్వచి ఝుపరాను తెలియంగైలాస వైకుంఠము
ల్తులలేకావని వానిపిడియటకుం దోచెంచి కీశాచ్యుతు
ల్వలుకంజూచిన నల్లరెండొకటె గాఁబైవెచ్చ దద్ధ్యోడిక. 18

తే. ఉభయరామేశ్వర క్షేత్రములందు నొకటఁ,
గాకుళాధీశు వాసంబుఁ గలదికొంట
నవ్వి కృష్ణానదీ తీర మంచెయలరుఁ,
గోత్రిశపంచక పరిమిత దేశమెన్న. 19

ఉ. పాడికిఁ బంటకున్ మహిమ పాలికిగోవృష భారికెల్లెడ
న్నాడుక నొప్పునస్త్రి ఫల వారములీనెడి వృక్షరాజికిం
గూడినతోట లొప్పుటకుఁ గూర్చున దెట్లొ యట్లొగోగితం
బోడిమిఁ జెందిపావనతఁ బొందుచులోకు లెసంగ నియ్యెడిన్, 20

సీ. కోత్రిత్రయంబునఁ గుదురఁ గృష్ణాతీర
మన్ని విధంబుల సమల తంసగి
తృణకాష్ఠ జలసమృద్ధికిఁ బశువృద్ధికి
సస్యఫలాప్తికిఁ జక్కఁగఁదగి
సుగుణసంపదయును సూనృతభాషణా
ద్గలసజ్జనావళి కలిమిసిదగి
పొలుపైన కట్టడంబులుజలాశయములుఁ
దోటలుదొడ్లొప్పు సీటుసఁదగి

తే. గీ. ఎట్టులెట్టుల నరసినఁ జూట్టుపట్టు,
సాటిలేనిది యిదెయని చాటుపట్టు
మెప్పుతగునని యొప్పింపఁ జెప్పుపట్టు,
ముద్దుగానుండు నదియొక్క మృత్తిపట్టు. 21

కం. పాళములుగ నక్షత్రపు, గోళములు నెలంగు మేడ కుంగంబుమ్మల
తాళములు మఱియునాగీ, కేళములునుగాంచు వారి కింగనుపట్టుల్ ॥ 22

చ. తక్కినపంక్తిచొల్లు ఫలి తమ్ములుకొన్ని సుపుష్పితమ్ములు
న్నెక్కుడుఁ జెక్కులై మిగుల లేఁతసుగొప్పది పింగఁగొప్పుగను
జక్కఁగఁగాను పింపఁగర సజ్జత ఖేచర పంక్తిగొప్పుగా
న్నిక్కిలి మక్కువందెలుపు మేలిమివాస్కులఁ దన్నుతుల్లగున్. 23

మ. నవరత్నంబులు కండెలెన్నులర యన్నాయల్మొదల్గాఁగనా
సవిమైపుట్టుచు భాసిలుంగనుకనే యాదంటులా పోచలై
నవగాంగేయ శలాకలిట్టులలరు న్నాఁగాను జేలొప్పెడి
న్వివరింపంగ నటుండుకాపులజగ ద్విఖ్యాతి యీపంటదే. 24

ఉ. ఊరఁదటాక మొప్పెడిఁ బయోధియనుంగు కుమారినాఁగగం
భీరతచే విశాలతను విస్తరనిర్మల వారిపూర్ణతన్
పారస పుష్పరమ్యతని జాంతరజంతు సుఖానుకూలతం
దీరములం బ్రకాశిలుచుఁ దీరిచినట్టుల నొప్పు రేవులన్. 25

ఉ. చక్కనిగిన్నె కొమ్ములు విశాలపుపీపులు మూపురంబులుం
జిక్కనిమేనులుం గలిగి చిత్రపువన్నెల మీఱునెద్దులు
న్మిక్కిలిపాలొసంగుచును మిక్కిలిపావన తంబొసంగుచుం
జొక్కపుదూడ లొప్పఁబాలు చుంగదగోవులు దొడ్లమూఁదలన్. 26

చ. మితముగఁ బెంకుటిండ్లలరు మిక్కిలియెత్తు భరంతుకల్గియు
న్నతముగ గచ్చుగోడలుత నాబులుడాబుగ నొప్పుచావిడుల్
జతగవిశాలతం దగువ సారలుఁగొట్టులు వంటయిండ్లులిం
కితరములౌ గదుల్పడక టింట్లనురంజిలుఁ జూడముద్దుగన్. 27

చ అలరెడిఁబూరియిండ్లకన నబ్బురమైన విలాసమొప్పఁగాఁ
జలికినివాన కెండకును జంకిసుమంతయు నొందకుండని
చ్చలునుసుఖం బొసంగుచు వసారలువాలిన నెత్తుతిన్నెలే
కలిగి తదంతరంబులు వికాసముగా విలసిల్లనెల్లెడన్. 28

ఉ. చాలగలీలగాఁ దనరు సందులగొందుల దొడ్లతోటల
న్వీలుగఁ దాటియాకులను వేసిపసందుగఁగుట్టి నిండ్లకం
బాలెకనంగ రావునడి పట్టునునుండెడి నిట్టరాడుత
చ్చాలలనేక భేదములఁ జక్కఁగఁబెక్కులు పిక్కటిల్లెడిన్. 29

తే-గీ. మదురుగోడలు గలదొడ్ల మధ్యనున్న,
కుదురుగలమోక లీనెడిఁ గూరగాయ
లెదురుగానట్టె యర్భకు లేగనైన,
బెదురుపెట్టక పసులూరఁ బ్రీతిఁదిరుగు. 30

సీ. భగవంతు నెల్లెడ భక్తిఁ గొల్చెడివారుఁ
బరమార్థతత్త్వంబు నెఱుఁగువారు
ధర్మమార్గప్రవర్తనమొనర్చెడివారు
ననుకూలభూతదయగలవారు
ఘనముగా నుపకారకారకులగువారు
విబుధవిధేయత వెలయువారు
కానిపోనిదురాశ లూనకుండెడివారు
సత్పాత్రదానముల్ సలుపువారు

తే.గీ. నగుచు జనులుందు రయ్యూర సుగుణఘనులు,
బలిమిగలవారు నారోగ్యభాగ్యవహులు
నిత్యసంతోషనిలయులు నిరుపమాన,
విభవయుతులును సుందరవిగ్రహులును. 31

ఉ. వాసము చేయుచుందురట వైష్ణవభూత్రిదశోత్తముల్సదా
భాసురపుండ్రముల్సిగలుఁ బట్టుగలంచుల పంచెకట్లునై
బాసుగ శోభిలంగ హరిభక్తికి రక్తికి యుక్తిరుక్తికి
న్వాసికి నెక్కు భూవసతి పాండితిసార్థకతల్ప్రకాశిలన్. 32

చ. వరగుణులంచుఁ జెప్పనగు వైశ్యులు కాపురమున్నవారటం
బరగెడివర్తకంబు కట బాగుగ సాఁగఁగఁ గష్టకత్వము
న్విడివిగఁ గల్గి గోగణము విత్తము ధాన్యము వృద్ధిఁ జెందఁగాఁ
గరమనురక్తి నెల్లరును గౌరవదృష్టిఁ గనంగ నొప్పఁగన్. 33

ఉ. కాపులు సార్థకాఖ్యఁగల కాలము గోగణరక్షణంబు నిం
కేపును జెంది సంపద వహింపఁగఁ జేయఁగ సస్యరక్షణం
బోపికఁ జేయుచుండి వినయోక్తులెయ్యెడఁ బల్కుచుండి సం
స్థాపక పెద్దలం గొలుచు ధర్మమొనర్తురు సిద్ధగాత్రులై. 34

ఉ. అందఱు సుందరీమణులు హర్నిశలన్నిజనాథపాదము
ల్డెందములందు మిడ్చికొని కీకులు తాకులు లేక సమ్మదిం
జెంది పతివ్రతాత్వమున జెన్నువహించుట ముగ్ధగుమ్మలుం
చందఱుఁ బల్కఁగా నయిన యందము నుందఁగి యుందురెప్పుడున్. 35

కం. ఆడుదురఁట బాలకులటఁ, బాడుదురఁట భక్తినీతి పదపద్యంబుల్
వీడుదురఁట దుశ్చేష్టలు, కూడుదురఁటసుజనవరులకూటములందున్.

మ. ఇట్టులన్వన్వయఁ గన్న యూర మహితాహీనప్రభావుండుదు
ర్ఘటకార్యాచరణప్రవీణుఁడు మహాగంభీరుఁడు స్థిరుఁడుం
బటువిఖ్యాతిని గన్న ధార్మికుఁడు జంభారాతి భోగుండు కో
మటులన్మేటిగఁ దమ్మనాహ్వయ సునీమాన్యుండు మున్నేర్పడెన్.

మానినీవృత్తము.

తమ్మనయొక్కఁడె ధన్యుఁడగున్నత తమ్మనఁ జెల్లెడి పల్కిచెనీ
తమ్మన నెల్లరెఱింగిరి తచ్చరి తమ్మనయమ్మన యమ్మనఁబూ
తమ్మన నాతని వర్తనచెల్లుహి తమ్మనకుందురె యాతనిచే
తమ్మనఘమ్ము ప్రహర్షదయాభరి తమ్మనఁగా విలసిల్లుసదా. 38

ఉ. ఈతఁడు ఖ్యాతిమంతుఁడయి యిట్లలరారఁ దదీయవంశమం
జాతులనన్యులెన్ను వరు సన్వినఁదమ్మన వారునాఁగ వా
రీతనివారలై రిటుల నెన్నియొపౌరుష నామముల్తగు
న్ఖ్యాతలమంచుఁ దద్విధముఁ బొందినతమ్మన వారినెన్నఁగన్. 39

కం. పౌలస్త్యగోత్రయుతులై, చాలఁగ ధర్మార్థములను సలుపుచు నిత్య
శ్రీలననేక కుటుంబము, లోలిన్శాఖోపశాఖ లొందుచు నగుచున్. 40

కం. భువినిట్టుల వర్ధిల్లుచు, భవుఁ దాలిచి పూజసేయు పరిపాటినిదా
మివటూరి వారి శిష్యులు, గవిరాజిల్లుచు నటుండి కాలముఁగడపన్.

ఉ. తమ్మనవంశ సంభవుఁడు దాతల తాతగు సుబ్బిసెట్టి చి
త్తమ్మున దేవభక్తియును ధర్మపురక్తియుఁ బిక్కటిల్లఁగాఁ
దమ్ములునన్నలుం దనదు ధాటికి దీటుగఁ బాటొనర్ప నీ
తమ్ముగ ధర్మకార్యములు తద్దయుఁ జేసెను ఖ్యాతికాముఁడై. 42

కం. కంచాకోమూరనుని, ర్మించిరివిష్ణ్వాలయమున మేలగు భాగం
బుచితముగ నూరనుద్రవ్వించిరి పెనుబావి చెరువు నెంతయుఁ బ్రీతిన్.

చ. చెఱువున కెన్నొ కోణములు చేసిరి కావలె నంచు జంతువుల్
పరువిడి దప్పిఁదీర్చికొన వచ్చియటొండొరు వుల్కనంబడన్
దొరకిన యల్పజంతువుల దుష్టమృగంబులు హింసచేయుటల్
జరుగమిఁ గోరి బెబ్బులుల భాగములన్గదిఁ గూర్చిరొంటనాన్. 44

ఆ. అల్లసుబ్బిసెట్టి కాత్మజుండగు వేంక, టాచలంబు సోదరాళిఁగూడి
తండ్రులేర్పఱచిన తత్తటాకాదుల, రహిని మెఱుఁగు వెట్టి రాణఁజెందె.

ఉ. పేరను వేంకటాచలము పెంపువహించిన ధైర్యసంపదం
దీరిన కాంచనాచలము దివ్యగుణాళి లసన్మణిప్రభా
పారతరోహణాచలము భాసురకీర్తి విశేషసంపదన్.
గేరెడిఁ గాహిమాచలము నిత్యవినిర్మల భక్తియుక్తుఁడై. 46

కం. ఆతఁడు గాంచెను పుత్త్రుల, నాతతమహిమాఢ్యులైన యాఱ్వుర సంతోఁ
ప్రీతిని జెనుపఁగ వారలు, నాతరబడి ధార్మికులయి యలరిరి వసుధన్.

సీ. పెద్దబ్రహ్మన్నయా నిద్దపు భక్తుండు
పెద్దబ్రహ్మకు నెన్న బుద్ధిపటిమ
చిన్నబ్రహ్మన్నయా వన్నెవాసిగలాఁడు
చిన్నబ్రహ్మకు నాను జెన్ను నెన్న
మహిత రామబ్రహ్మ మహిత కార్యధ్వంసి
విహితాప్త జనబుధ సహితుఁడగును
పరగు లక్ష్మీకాంత మెఱుఁగుఁజిన్మయుగుణి
మెఱుఁగెక్కుడగు లేదు తఱుగసఁదగు

తే-గీ. అల్లవీరేశలింగాఖ్యుఁ డెల్లరకును,
సల్లలితగతిహిత పడుచల్లనతఁడు
వేంకనాహ్వయుఁడగు నిష్కళంకతఁగను,
శంకరాంఘ్రిసుమాళి నిశ్శంకుఁడోలి. 48

తే-గీ. మొదటిముగ్గురు బిడ్డల ముద్దెఱుఁగరు,
నడిమియిఱుగురు నిఱువురు నందనులను
వేఱువేఱుగఁ గన్నారు వెన్కయాతఁ,
డొకఁడె బహుపుత్త్రిజనకుఁడై యొప్పసన్న. 49

కం. తనపేరునురామాఖ్యయుఁ,దనయులకిడె నాల్గవతఁడు దగునైదవయా
తనికిని సుబ్బారావును, జినలక్ష్మీకాంతమునసఁ జెలఁగిరితనయుల్.

ఉ. వ్వారలలోని వెంకనయ వారితసత్వగుణాఢ్యుఁడై సదా
చారముగల్గియన్నలకు జంకుచునింటఁ బాలానఁ గార్యము
ల్తీరిక లేకయుండఁగడ తేర్చుచుమిక్కిలి కష్టజీవియై
యూరుపునేరుపుందనరి యొప్పునమాయకుఁడై ప్రకాశిలెన్. 51

తే_గీ. అతఁడువరియించె గంటసా లాన్వవాయ,
మందుఁబుట్టిన భద్రమ్మ నాపెపతికి
జంటయైనిర్వహించెఁ దానింటిపనులు,
పసులనిసుగుల రక్షణ పనులుగూడ. (ములో

కం. అలసతియందాఱ్వురఁదన,యులఁగాంచెంగొమరుసామికొప్పు మొగ
విలసిల్లుబుతువులోనా, వెలసిరిభూస్థలిని వారు విశ్రుతులగుచున్. 53

కం. మునుముందుగఁబ్రభవించిన, తనయుఁడుపిచ్చయ్యపరమ ధార్మికుఁ
డనఁగా, ననుజన్ములఁదనయులగతిఁ,గనివర్ధిలఁజేసెనిదిజగద్విదితంబౌ.

కం. ఒగినారయరెండవసుతుఁ, డగునిత్యోత్సాహి వేంకటాచలమనఁగాఁ
దగునతఁడలు పెదతండ్రికి,జగతిని గర్మములు సేయ జతపఱుపఁబడెన్.

కం. పదపడిమూఁడవపుత్త్రుఁడు,విదితయశోధనుఁడుధర్మవేదిమహితుఁడు
న్నదయుఁడునరసింహాఖ్యుఁడు,కుదిరికగలధీయుతుండుగోవిందుఁడునగున్

కం. మీఁదన్నాలవ కొమరుఁడు, వేదాంతార్థజ్ఞుఁడగును వివరింపఁగసా
మోదుఁడుగోపాలాహ్వయుఁ,డాదరముగముచ్చటించునందఱితోడన్

కం. ఏనవసూనుండరయన,
హీనోదారుండురామ కృష్ణాహ్వయుఁడీ
శానాంఘ్రి కమలభృంగము,
నానందమయుండు నిర్మలాత్ముఁడు గుణియున్.

కం. కడపటియాఱవ సుతుఁడే, ర్పడజ్ఞానమయుండు వీరభద్రాభిఖ్యుం
డడఁకువయోరుపుఁదీరుపు, గడనన్నేరుపువినీతి గలధన్యుఁడునౌ.59

కం. ఇఁకనెన్నఁగ నొకపుత్త్రిక, వికసత్కమలాయతాక్షి వేంకటసుబ్బాం
బికపరదేశార్యుపసతి, సుకరామోదకరసుగుణ శోభితకలిగెన్. 60

ఉ. ఇట్టుల బిడ్డలేరుపడి యొప్పున వర్ధిలుచుండు నట్టియా
పట్టునఁ బూర్వజన్మకృత భాగ్యవశంబున దారి యేర్పడం
బుట్టెను బుద్ధి వెంకనకుఁ బొందుగఁ జేరువ నున్న బందర
న్పట్టణమందుఁ జేరనిటఁ బత్నికిఁ బుట్టిన యిల్లునుంట చేఁ. 61

ఉ. బందరనందు రక్కజన భాష సముద్రపు రేవుపట్టణం
బిందొకయప్డు మ్లేచ్ఛజను లేలికలై యలపేరు పెట్టిరం
చందతెలుంగనయ్యెడి మహా మహిమాంచిత మిద్దటంచు నిం
కొందఱొ ప్రాజ్ఞవర్యులు రచించిన గ్రంథములోలిఁ దెల్పెడిన్. 62

మ. ధరణీశుల్పటుగర్వమేరుపడ సద్ధర్మంబులన్మానిదు
ష్కరులై యుండఁగ జామదగ్నిముని సీకన్వారిఁ బోకార్చియా
ధరణింగశ్యపమౌని వర్యునకుఁ దా దానంబుఁ గావించిన
త్వరుఁడై యంబుధి వేడికైకొనియె నూత్నక్ష్మాతలం బిద్దడే. 63

ఆ. తపసిపూడినాఁగఁ దనరారుపట్టున, భార్గవుండు తాఁదపంబొనర్చె
నెలయఁ జేయనైన బృందావనంబిది, బందరునకుఁ బ్రకృతిపదమిదంట.

చ. ఇటులొకపూర్వగాథతగు నేయది యెట్టుల నున్న నెంతయో
పటిమముఁ జెంది పూర్వమున భాసిలినట్టుల గుట్టులొప్పెడిం
గటకటకొన్ని తావుల నగారములున్న గరుల్కనుంగొనం
బొటబొట కంటనీరొలుకుఁ బూర్వవిలాసము వెచ్చరించుటన్. 65

తే_గీ. ఉండుబందరు కోటను నొక్కభాగ,
మేమియును లేదు వివరింపనాము శేష
మప్పుడుండు నగడ్త యొండిప్పు డొప్పి,
లోఁతున నెతొంటి రాణింపు లోఁతుఁ దెల్పు. 66

తే_గీ. అయిననటనిటఁ బ్రాయిండు లమరువీధు,
లుండుఁ జేరువ గిలకల దిండితనరు
నావలొప్పారు రేవుండు నడచుచుండు,
దినదినంబును నిగుమతి దిగుమ తులట. 67

ఉ. చేరువఁ బట్టణంబుతగుఁ జెన్నలరారెడి పెద్దవీధుల
న్సారస పుష్పశోభిత విశాలతటాకము లన్నరోత్తమా

గారవిమాన గోపురని కాయములంబు రసాధశోభల
న్వారకరాజధర్మపరి పాలకులొప్పెడి హార్మ్యపంక్తులన్. 68
ఆ. విజయవాడనుండి వెడలించితేఁ బడ్డ, కృష్ణకాల్వనాగు లేఱనంగఁ
బహుచుజీవనంబు లిడుచుండుఁ బౌరుల, కెల్లరకునుమిగులఁగొల్లగాను.
ఆ. బీజవాడకిటకు బిరబిరఁ జనరాను, ధూమశకటమొప్పఁదోయఁదకిని
బర్వములనువచ్చుబహుతైర్థికాళికిఁ,జాలమేలుఁగూర్పఁజాలునదియె.
మ. కలవెన్నో పురము ల్మహామహితము ల్కల్యాణ భూయిష్ఠము
ల్వలువన్నెల్బహుభంగులంగలవి యీప్రాముఖ్య మెందెట్టివా
రలకుంగానఁగరాని దద్దెదనఁగా రాబట్టుసర్ణ పేటనాఁ
బోలుచుంజెకపుఁజోటొకండునడుమ న్మద్దైనకోనేటిశోభన్.
సీ. వేనవేల్గజముల విస్తీర్ణ మొప్పెడి
నడిచోటఁ బనులెన్నొ నడచుచుండు
చుట్టుముందొకబారు కొట్టులొప్పారును
వర్తించుబహువిధ వర్తకమట
వానివెన్కనుమంచి వైశాల్య మునవొప్పు
వీథిలోనిటునటు వెలయుఁగొట్టు
లందును వాణిజ్య మందంబు గాసాఁగుఁ
దరగతి కొకతట్టు పరగునట్టు
తే.గీ. మఱియు నడిబార్లు వ్యాపించు మార్గములకు,
రెండువైపులనంగడు ల్మెండుగ్గఁ దగు
దూరదేశా గతాచ్ఛ విస్తారవస్తు
సంతతులటుండుఁ గననెంతొ సంతసమగు. 72
సీ. నీటుగా నొప్పుకో నేటిని తాలతో
ముద్దుగాఁ గట్టిపై హొద్దు నరును
నినుపకంబంబులు నినుపగొలుసుఁ గూర్చి
తగునాస నములులో తట్టుననిడి
నలువైపు దారుల నిలువులరాతిబా
టలుతటాకమునశోభిల నొనర్చి

అట్టిపాటలకూట మదినట్ట నడుమాట
నటశిలా స్తంభంబు నమరఁ జేసి

తే-గీ. రాణమీఱంగ మేటిని శ్రేణులొసరఁ,
గట్టిబహుశోభ లందఁ గన్పట్టునట్లు
చూపుచుందురు పురవరి శుద్ధతపని,
చూచువారును బుగమును గాచువారు. 73

తే-గీ. అలరుబహుశోభ రామలింగాల యంబు,
రంగనాయకు నివివాస రాజముమఱి
భావనారాయణస్వామి భవనమునట
మీరుభయులును వసియించు మేటిగృహము. 74

కం. పలుమాఱా చతురస్థలిఁ,
బలు తెలుఁగులసభలుగూడి బహువిధమతశో
భలఁదెల్పుచరిత లన్నిబు,
ధులుసెప్పుచుఁగంద్రుమెప్పుతులయొందొప్పన్ ?

సీ. ధరణీసురి ప్రభువరులు కాన్రేగుల
వారిమేడయునింట్లు వరలునొకట
శ్రీమంతుబిరుదుచేఁ జెన్నొందు నేర్లగ
డ్డాన్వయుల భవంతు లలరుఁజాల
శివిరాజాబొమ్మ దేవరవారిసౌ
ధంబొప్పఁ దగుజమీన్దార్ల వింక
ఆనవాబుల దేవిడీ నిలయములందుఁ
బడనిమేడలుపొందు వరగుచుండు

తే-గీ. బ్రాహ్మణ శ్రేష్ఠుల విమఱి వైశ్యవరుల,
వంశపుత్రిజవరేణ్యులవి మేడ లంచితములు
ఓలిఁబురసౌధ మునుహాట కాల యములు,
సాహుకారుల సత్రము ల్చాలఁగలవు. 76

సీ. మున్ను నోబిల్డొర మొదలిడ్డ సర్వక
లాశాలశోభిల్లు లాలితముగ

ముంగమూర్ణ రసింహ ముఖ్యపాలితమయి
భాసిల్లు హైందవ పాఠశాల
ఆంధ్రజాతీయ కలాగార కర్మాల
యంబుగాప్పెడిని నాణెంబుగాను
తగుఁగ్రైస్తవుల యుపాధ్యాయ శిక్షాపాఠ
శాలమున్నార్కిఁచే స్థాపితమయి
తే-గీ. వానిశాఖలునిఁక వేఱు పూనికగల,
బాలకుల పాఠశాలలుఁ జాలఁగలవు
బాలికా పాఠశాలలుం బరగునట్లు,
రాత్రిబడులును సాఁగు నిరంతరముగ. 77
ఆ. రాజధానిపురిగ రాజిల్లు నదిగాన, మండలాధికారి మహితసభయు
సర్వధర్మవిధి విచారణకర్తల, న్యాయసభలునెన్ని యోయలరెడి.78
సీ. ఆపౌండరీకాంత మన్ని యాగంబులు,
చేయించు వారును జేసినారు
గణితలక్షణముఖ్య ఘనశాస్త్రములనెల్లఁ
జదివించువారలుఁ జదివినారు
వివిధావధానము ల్వివిధకవిత్వము
ల్నేర్పించువారును నేర్చినారు
జంత్రగాత్రంబుల సౌకర్యయుతముగాఁ
బాటనేర్పెడివారు పాడినారు
తే-గీ. రాజకీయభాష రాణనాటకముల,
నీటుఁగన్న పటిమ నిరుపమాన
మైనగారడీయుఁబై నఱాలెత్తుట,
గొలుసుఁద్రెంచుటలనుగుశలులుంద్రు. 79
క. అదియేమిచోద్యమోయె, య్యదిఘనమగువిద్యయనుచునభిమతిఁగనున
య్యది మొదలిడినేరిచికొని, విదితులుతామగుచునుంద్రువివరింపనిటన్,
సీ. పలు తెఱంగులనేత బహువిధములఁ జేత
యూరఁ జేరువయూర్ల మీఱుచున్కి

పలుపసందములనొప్పు బలెసాయలును మెప్పఁ
గలకలంకారియుం దలరుచున్కి -
పలుయంత్రములబల్మిఁ బటుకర్మములకల్మి
యందందుఁ గ్రమవృద్ధినందుచున్కి -
పలుమాదిరులచేతి పనులొప్పనగుభూతి
మెప్పుకొల్లగా నెసఁగుచున్కి -
తే-గీ. ఆదికాలంబునుండి ఖండాంతరముల,
దూరరాష్ట్రంబులందు విస్తారయశముఁ
గన్నవారల తోవర్తక మ్మొనర్చు,
చుండుపరిపాటిమాపేటి కుండుమొంపు. 81

కం. పొగయోడలుఁ బొగబండ్లిం,
బగుదేశపు శకటపంక్తి యనువైయుండన్
దిగుచుతు లెగుచుతు లొప్పెడిఁ,
బగలునేర్యనక యెప్పు బహుళరమ్యములై. 82
సీ. వేదశాస్త్రములభూవిభులవిద్యనుగూడ
నారితేరియుఁ దెల్వినతిశయించి
న్యాయవాదిత్వము రాజకీయోద్యోగ
మనుపునపాండిత్యములుఁగలిగియు
అగ్రహారంబుల ననువైన భూముల
నరుమానములువచ్చు వసతికలిగి
వడ్డివర్తకమును పరయాజనంబును
పాధ్యాయతయువైద్య పత్రికాద్య
తే-గీ. పత్యములవృత్తు లొప్పారి ప్రబలులైన,
వైదికులునునియోగులు వైష్ణవులును
మూడుతెలుఁగుల వ్యాపార్లు గూడమఱియు,
లింగధారులు విఘనను లెల్లెఁగుచుండ్రు. 83
సీ. దేవభాష యొకింత దేశభాష మఱింత
దేశాధిపతిభాష తివిరికొంత

నేరిచి లెక్కలోఁ దీరుపుఁ జెందియు
శమమును దమమును జాలఁగలిగి
వస్త్రవాణిజ్యంబు వరధాన్యవర్తకం
బుప్పుబీయమునంపు చుండుపనియు
కలపయు నాపతాల్కడలి సున్నముఁగాచ
వస్త్రాదులిటకురాఁ బట్టుపనియు
తే-గీ. సమరఁగా వాని క్రయవిక్రయములు సేత,
వడ్డిరాఁబడి పొలముల వచ్చుబడియుఁ
బ్రబలి దేవావనీ సురభక్తి కలిగి,
వైశ్యులొప్పుదు రనుపమ వైభవముల. 84
సీ. రాజభాషాపరిశ్రమచేసి బహుపరీ
క్షలఁ దేఱి యుద్యోగములుగడంచి
చాలరంగులపను ల్సరసంబుగాఁ జేసి
దూరదేశములనుం జేరి కెక్కి
బహువిధవాణిజ్య ఫలమునుం బొందుచు
స్థిరజీవనంబులం బరగుచుండి
పలు తెఱంగులచేతి పనులొనర్చుచు వాని
లాభంబులును గీర్తి శోభయుఁగని
తే-గీ. వెలయుచున్నారు పురినాఁడి వెలమవారు,
కాపురంబుండి యున్నారు కాపువారు
మఱియునితర చతుర్థులు మహితగుణులు,
సత్యసంధులు సాధువు లొస్సెఖ్యవహులు. 85
సీ. సింధు ప్రయాణము ల్సేసి గడించుట
నోడలు న్మేడలు నొప్పునుంద్రు
బహువిధాభరణము ల్మహితము ల్నిర్మింప
ఖ్యాతిని భూతిని గాంచుచుంద్రు
వివిధాంబరములు కావించు విన్నాణము
నేరుపుం దీరుపీ మీఱుచుంద్రు

చిత్రపటములు రచించునై పుణ్యము
వన్నె చిన్నెలఁ గూర్ప వరలుచుంద్రు
తే-గీ. నవ్యవిభవము లొనగూడు నావికులును,
ఘనతఁ జెందిన యలస్వర్ణ కారకులును
వరశివారాధనపరులు వస్త్రకరులు,
రమ్యగాత్రంబు లొప్పువిగ్రహ కరులును. 86
సీ. సయ్యదు ల్మొగలులు చాలగా షేఖ్పఠా
నులు నాఁగ నాల్గు తెగల తురకలు
సున్నిషియాలన నెన్ని కౌమతముల
నెగడుచుఁ దమన మాజ్ఞ యతివిడక
నియమిత దినములఁ నయమార్గములఁగూడి
యాఖురాన్పఠనంబు నాచరించి
మొహరమే తేఱఁగా విహిత ధర్మంబున
బహుశోభ నెరవేర్పఁ బడనొనర్చి
తే-గీ. బలు మొఖాసాల నృపదత్త భరణములను,
వర్తకంబుల నుద్యోగ వైభవములఁ
జేతిపనులను సముచిత ఖ్యాతిఁ గనుచు,
హమ్మదీయులు గలరీ పురమ్మునందు. 87
ఉ. బాలురు బాలికామణులు బాగుగవిద్య గడించు సట్లుగాఁ
జాలపరిశ్రమంబుఁ గొని చక్కఁగ నేర్పుచు నైజసస్థలం
బోలిసమస్త మానవుల కూరకబోధయొనర్చి యుల్లర
స్థిలఁగఁ జేర్చికోఁ గనుచు లెక్కకు నెక్కవయుండ్రు హైస్కూలు. 88
సీ. తఱచుగా మేటి సత్సభలు గూర్చియు
నుపన్యాసంబు లిప్పించు సలసరసులు
బహుసమాజము లేరుపఱఁ జేసి యందంగు
వర్ధిల్లఁగ నెడి విద్యార్థి జనులు
కాలోచితంబుగా లీలల గుమిగూడి
తగువిధి నసఁగంగ [illegible]

బహువిధోత్సవములు రహిని సర్వంగనా
సక్తిఁజెందుచునుందు భక్తపరులు

తే-గీ. వీనులకువింపటుండఁగ మానసంబుఁ,
దనియఁజేసెడి మంగళధ్వనుల వాండ్రు
భరతశాస్త్రం బెఱింగిన పటిమగలిగి,
యున్న వేశ్యలు నున్న వారూరి నిండ. 89

సీ. నిఖిలభూతములకు నిత్యోపయుక్తంబు
లగుచెరువులమర్ప నైనవారు
భక్తాళిసేవించి పరమందు నట్టిదే
వాలయంబు లమర్ప నయినవారు
అన్య దేశాగతు లైన దరిద్రుల
కన్న సత్రములిడ నయినవారు
పరపురములనుండి వచ్చుపండితులకు
నర్థమిచ్చి భరింప నైనవారు

తే-గీ. అందు నెవరైన నిందుండ నభిలషింప,
నింట్లుఁదగిన యుపాధులు నేరుపఱచి
తగినవిధములఁ గాపాడు ధార్మికాళి,
రొందఱోయున్న వారుమా బందరందు. 90

తే-గీ. ఇట్టిపొందిక లొప్పిన పట్టణంబుఁ,
జేరఁదమ్మన వెంకన్న కోరుటరయ
భాగ్యకాలంబు రాఁబట్టి పదవిపట్టి,
ననువుగాబుద్ధి పుట్టె నంచనఁగ వచ్చు. 91

చ. కలిగిన భాగ్యసూచనకుఁ గారణమేమయి యుండవచ్చునో
తెలిసికొనం బ్రయత్నపడ దివ్యదృగీక్షణమున్న వారమా
కలవిధమింక నే మగునో కానఁగనైనదొకండు తెల్పెదన్
సలలిత రీతినమ్మనగు శాస్త్రమును న్వివరించి చెప్పుచున్. 92

కం. ఆతనిమైదవ సుతుఁడుమ, హీతలవిఖ్యాతరామ కృష్ణార్యుండీ
భూతికిఁ గారణమైతగు, జాతకముకలట్టిఁడనుచు శాస్త్రవిదితమౌ. 93

ఉ. శ్రీముఖ వత్సరంబు నను శీతలవేళను బుష్య శుద్ధమౌ
దా మొదటం జెలంగు తిథినర్కజవాసరరాత్రి మూలపో
గామణి వచ్చుతారఁదగు కాలపు వృశ్చికలగ్న మందునా
నా మఱునాఁడు పస్నుసమయంబునఁ గాంచిరి రామకృష్ణయ్యర్. 94

తే.గీ. కన్నతలిదండ్రులకు మోద మున్నదరుదె,
ఉన్నస్థితిగతు లిటఁగను చున్నవారు
వన్నెగానుండు ననవిను చున్నవారు,
మిన్న సంతోష మందుచే యున్నయెడల. 95

కం. కవిబుధులు తనువు సన్నశి,
రవులర్థము నందుమూట రవిజుఁడు విద్యర్
భువిసుతుఁ డాజిట రాహువు,
తవిలెగురుఁడు లాభమునఁ బదపడి ధ్వజంబుర్. 96

సీ. శ్రీముఖాబ్దమున నే శివగురు బుధభక్తి
శ్రీధీలెసంగెడి చెల్వుఁ గలిగె
పౌషమై యుపకారి బహుధని నెరదాత
ధర్మజ్ఞుఁడును మంత్రి తానయవ్యా
పాద్యమి గాబహు పరిజన సంపద
జ్ఞానంబు ధనము శృంగార ముఁగనె
తొంటియాషాఢమై యుంటచేతను బుద్ధి
ఖ్యాతిసూక్ష్మగ్రాహి కత్వము బ్బె

తే.గీ. వృశ్చికంబాట నౌదార్య వినయగుణము,
లుండిమృష్టాన్న మొరులకు దండిగనిడు
ధనువుశశి చెందఁ బ్రాజ్ఞుండు ధార్మికుండు,
జనహితుఁడు దేవ భూసురార్చన రతుఁడగు. 97

కం. శనిదినమునఁ బ్రభవించుట,
యనుయామ్యాయ సమునందు నుద్భవ మందం
గనుటయు జతపడి సాహస.
మునుగోపముఁ బట్టుదలను మొలపించెఁగటా. 98

సీ. బుధుఁడుశుక్రుండును బుట్టులగ్నమునందు
నుంటచే జ్ఞానియు నుచితవక్త
ఆలోచనగలాఁడు నాయువొప్పిన వాఁడు
ధనగుణలావణ్య ఖనిశుమియును
మృదుభాషి సదయుఁడు మేటికీర్తిగలాఁడు
స్త్రీప్రీతి వస్త్రసంప్రీతి యుతుఁడు
ధనదాతగణిత శాస్త్రజ్ఞుండు సుఖియస్త్ర
వేదిదృఢ శరీరి సాదరుండు.
తే.గీ. తీర్థయాత్రలొనర్చెడి దేవహితుఁడు,
భ్రాతృవైషమ్య మొకకొంత పరగునతఁడు
నగునటంచును శాస్త్ర మండగపడునది,
తగునుసుమ్మనఁ బ్రత్యక్షముగఁ గలదిటు. 99
ఆ. బుధుఁడుశత్రురాశిఁ బొందెనాతండష్ట,
మాధిపుండు భృగుఁడు వ్యయపతియగు
తనదుజనులెశత్రు తతియయి కష్టన,
ష్టములొనర్తురష్ట యమరెఁ గనఁగ. 100
చ. రవియును జంద్రుఁడున్ధనపు రాశిఁ బ్రకాశిల నల్పతోషియై
యపుమితమైన విద్యగల యాతఁడు శోభనవంతుఁడుం బ్రతా
పవిలసితుండురోగి ధనవంతుఁడు యౌవనమంకురింపనే
ప్రవిమల రాజమాన్యతయుఁ బ్రాభవముంగను నష్టమైతగన్. 101
కం. శనివిక్రమమున స్వస్థతఁ,
గనియుండుట నాయువెచ్చు కలిగిప్రతాపం
బునుబొంది ముదము లేమియుఁ,
దనసోదర వృద్ధియుఁగని తనరునటాయెన్. 102
ఆ. వాహనమునఁ గుజుఁడు పడిగృహచ్ఛిద్రంబు,
బాల్యముననుదండ్రి మారకంబు
తగనియింట నునికి తల్లిదీర్ఘాయుస్సు,
బందుగులను రోయు పనియునిచ్చెం. 103

కం. ధీయుండతి సుఖమోక్షపు,
దాఁకినను వైన యట్టి ధర్మరతుఁడుగా
నాఁటిరాహువు వ్యయమునఁ,
జేరిన కేతువును జేయుఁ జెలఁగు నటులనే. 104

ఉ. ఆయమునం దెసఁగు గురుఁ డాయువు విద్యధనంబు నిచ్చు యా
దాయము పెక్కు భంగులన దాయొసగుచు నుండి కీర్తిసం
ధాయక సుప్రతిష్ఠలు ముదంబునఁ జేయుచు భాగ్యవృద్ధిసో
పాయనినిష్ఠనుండ సదుపాయ మొనర్చున విచ్చటం దగుఁ. 105

తే-గీ. కేంద్రమందును శుభులిద్ద ఱుంద్రుగాన,
నాఁటనున్నాఁట బాపులున్నారుగాన
గురుఁడు లాభంబు నందును బరగుఁగాన,
నాయురారోగ్య భాగ్యంబు లతిశయిల్లు. 106

చ. ధనమున భాగ్యరాజ్యపులు తద్దయుబల్మిఁ జెలంగుచుండి నా
ధనపతి లాభమందలరఁ దాజయ శాలిగసర్క సూతి స్వాం
శనుగొని స్వస్థుఁడై గురుని చక్కనిచూపొన గూడియుండఁగా
ధనమును లాభమున్జయము ధాటియుఁ గీర్తియు నబ్బుటబ్బమే? 107

ఉ. పాచకుఁడైన చంద్రుఁడిడు వస్త్రసుభూషణలాభసౌఖ్యముల్
పూచిఫలించు నట్టులల భూబలరాజ్య విభూతి ధైర్యముల్
యోచనచేయు బుద్ధిమతి యుత్తమభోజన ముత్సుకత్వముల్
యాచకుల న్భరించెడి సమర్థత యన్నియు నిచ్చునొప్పఁగ. 108

తే-గీ. ధురధురాయోగ మొప్ప బంధురతరముల,
సకలసౌఖ్యంబు లిచ్చును సారములగు
విపులసత్కీర్తి వెలసెడి విపులయందు,
నరవిధర్మార్థకామ మోక్షములు కలుగు. 109

సీ. పర్వతయోగంబు ప్రభుతయశంబిచ్చు
ముప్పదియైదేడు లొప్పఁగాను
సుఖయోగమిచ్చు సత్సుఖమును బదియాఱు
వత్సరంబుల యీడు నమ్చునపుడు

విష్ణుయోగము బహు విభవభోగములిచ్చి
ధనిని గుణిని జేసి దాతఁ జేయు
తగుఁజతుర్ముఖయోగ మొగిజయి నృపుఁజేసి
సత్కార్యము లొనర్చు సరణిఁ బెట్టు
తే-గీ. యుగ్మయోగము రాజత్వ మొనరఁ జేయు,
మాపుతంబౌను దురితాప హారకంబు
ఇంకనిట్టివికల వెన్నొ యెన్న లేక,
గ్రంథవిస్తరభీతి సంగ్రహ మొనర్తు. 110

ఆ. ఇట్టికోటిమొప్పు నట్టియాతండొక, పట్టిగానుబుట్టి యుట్టిపడనె
మ్మెట్టబందరందుఁ బుట్టియుండునుబుద్ధి, దిట్టమునపదవిఁ బట్టుటకును,

కం. పదియాఱేండ్లతనికిఁగా, నదనపుడొక కొంతయగుడు నభివృద్ధిఁగనం
బదపడియావనమందును,బిదపందగ ముప్పదైదు పేరిమియొచ్చెన్.

చ. రమణియు మంచిజాతకపు రాణకలట్టిది కూడెమేలిదే
రమణుల భాగ్యమన్నలును రాణులపేరులు క్రుంగఁజేయు నా
క్రమమున జాతకంబులిలఁ గానఁగనౌనిదియట్లు కాకపెం
పమరఁ బరస్పరంబుఁదగు నందునఁ బొందికఁ జెందిమీఱునా. 113

కం. ఇందులకు గుఱ్తుకాఁగల, సందేశము పెండ్లియైన సంవత్సరమే
యందుకొనె భాగ్య మినుమడి, పొందికఁగన్నట్టిజనులబుద్ధికిఁదోఁపన్

చ. ఇదిసరి బందరందు వసియింపఁగవచ్చిన వెంకనాహ్వయుం
డదిమొదలబ్ద యుగ్మమున కయ్యమరాలయ మందెఁబుత్రిసం
పదఁగను భాగ్యమాతనికిఁ బట్టియుఁబట్టఁగ లేదువారిసం
పదలుగనంగనౌ పదవి బాహుబలార్జన మాత్రజీవిగాన్. 115

ఆ. ఒక్కజ్యేష్ఠసూనుఁ డుపనయనంబయి,
యున్నవాఁడు మిగిలి యున్నవారు
పిన్నవారు వారిఁ గన్నారలున్నారె?,
అన్నిమీఱె యగుట పన్నెమీఱె. 116

కం. పాదంబీయూరనునిడ, సోదరులాఱుపురసగ్రజుండుపిచ్చయ్యా
పాదుకొలిపె వాణిజ్యం, బాదుకొనిరితమ్ములెల్ల ననువర్తనచేన్. 117

ఆ. పూనికయును శ్రద్ధఁబూనిపిచ్చయ్యయే, పాటుపడెననుచుఁ జాటవచ్చు
పీలుఁబట్టితొలుత నేలూరనీయూరఁ, గిటుకెఱిఁగి చేసెఁ గృషియొకింత.

ఉ. బట్టలవర్తకంబునకు బాగుగ నెన్నిక కెక్కినట్టిదీ
పట్టణమంచు నిందుఁదమ బంధువులై తగు మేనమామతో
గుట్టునెఱింగి యీపనినె కోర్కెనొనర్తురటంచు నెంచిచే
పట్టిరదే మహోన్నతిఁ గొని పట్టినదెల్లను బంగరైతగన్. 119

తే-గీ. కలిసివచ్చెడి వేళరా నలయుఁగాని,
దోనదోన యటంచు నెల్లవరేనగవచ్చు
దినదినంబును మఱియెచ్చు దీనిమచ్చు,
సుకరముగఁ గనలోక నాటకము నచ్చు. 120

ఉ. ఆయెనివాహముల్వరుస నాదటికాయెను వేళపట్టుల
న్నీయుత్తులంచు నెల్లరను తేజమునబ్బను సాహసాన్వితా
నాయపువన్నె వాసులుక సంబడెనయ్యెను ధర్మకార్యముల్
చేయఁగనై యశంబుఁగని శ్రేష్ఠులుసాత్త్విక నామధేయులై. 121

తే-గీ. అట్టిపట్టంబె పిచ్చయ్య యభ్యుపాద,
సేవఁగోరుచు రజతాద్రిఁ జేరనరుగ
గట్టిపట్టొప్పనగు వర్తకంబుగానఁ
గడఁగితమ్ములు దానిని నడపఁబూని. 122

కం. పిచ్చయ్య భార్యత్రితతియని, యచ్చుపడిన పేరఁబడిన నాయమ్మలోన్
లచ్చుపడి మచ్చికంబడె వచ్చుబడియుమిగిలి భాగ్యవంతుడనులనగన్.

ఆ. అంతఁగొంత వడికి నైరివిభక్తులు, ఇంత మెఱిగెఁ జమురు నిచ్చిచనిన
యట్టిపిచ్చయ సతియెట్ట యెదుటనున్న, నిల్లునిలిపి భాగమీయవలెను!

ఉ. పెద్దగు వేంకటాచలము పిచ్చయపిమ్మట నన్నయుండెడు
నెద్దగు బ్రహ్మయాహ్వయుని పేరిలనిల్పఁగ నింగినాడఁగ
సిద్దయు వేఱుగామిగిలి యొప్పెడు పెద్దగు నారసింహమా
యొద్దిక బుద్ధిముద్దులుగ నారసినవ్వుల చేయుచుండెడిన్. 125

కం. పెద్దలయెడ సద్భక్తియుఁ, దద్దయు విశ్వాస మఖిల ధర్మములందు
న్నొద్దికఁ బిన్నలయెడఁ దగు, నిద్దములై యున్ని యొప్పనియతిగలాఁడౌ
ఆ. అలయుడత్తు వంశమందుద్భవించిన, నాగరత్నమనెడి నాతిమిన్న
నాదినుద్వహించి యాపె యందుంగనె, ముద్దుగాను సుతులనిద్దఱినిల.
కం. ముందొదవిన సుతునకు నా,
నందముగాఁ బిచ్చయయను నామమిడియిఁకొ
నందను సుబ్రహ్మణ్యమ,
నందగు పేరుంచి పిలిచె నరసింహామొగిన్. 128
చ. తనమమకార మున్మెఱచు తమ్ములలోఁ దొలి వానిజ్యేష్ఠనం
దనుఁడయి పుట్టుచుండఁగను దానికిఁగుఱుతుగ నామమద్దియే
పొనరిచి కొంచునేరుపడి బుద్ధులుసెప్పెను లోకమంతకా
వెనుకటిపిచ్చయే యనఁగ వెల్లడికాదె తదర్థముల్లనన్. 129
ఆ. అంతఁగొంత కాలమరుగంగఁ దుదిపేర, భద్రుఁడంచెన భద్రుభద్రపదము
అతనిదత్తపుత్త్రుఁడాయె సుబ్రహ్మణ్య, మిచ్చగించితండ్రియిచ్ఛఁగాన.
కం. మఱికొంత కాలమేగ,
న్నరసింహము కూడ రొప్పనగముం జేరం
దఱియగుడు వయిన మెఱుఁగనె,
నరసుండ తఁడౌటఁజేసెఁ జక్కనియూహన్. 131
కం. అట్టుల యోజించియుఁదన,
పట్టులఁ దానొప్పగించె భార్తిలలోనన్
దిట్టయని మదికిఁ దోఁపం,
గిట్టెడి హితమొప్పరామ కృష్ణాఖ్యునకున్. 132
తే-గీ. మున్నెపిచ్చయ్య నెన్నన యొన్నతుండు,
వన్నెకింకెక్కఁ జేరెనా పిన్నతండ్రి
యొద్దననుసట్టి ధర్మపు బుద్ధికుదిరెఁ,
బెద్దపేరంద నొసట్టి యొప్పకఁగనె. 133

చ. అతఁడెకదా గుణాభరణుఁ డన్నివిధంబుల వన్నె కెక్కఁగా
హితపడి సజ్జనుల్మదికి నింపగు ప్రీతిని జెప్పికొందురీ
వితమె ప్రశస్తమంచితఁడె విశ్వసనీయుఁడటంచు ధాత్రిపైఁ
గతయిది యొప్పఁగా దెకల కాలము ధార్మికు లిచ్చ మెచ్చఁగన్. 134

సీ. ఇతనిఁబట్టియె కాదె యీతనికులజులఁ
జేర్కొంటి నిందేను ప్రీతితోడ
ఇతనిఁబట్టియె కాదె యీతనిపురమును
వర్ణించి నాఁడను వాసిమీఱ
ఇతనిఁబట్టియె కాదె యీతనిపూర్వుల
పల్లెవర్ణించితిఁ గొల్లగాను
ఇతనిబట్టియె కాదె యీతనిదేశము
స్వస్థసుజనులం దెలిపినాఁడ

తే.గీ. ఇట్టిలోకైకమహితుఁడై మెప్పుఁ గనఁగ,
గాదె యుద్గంత వెలువడ ఘనతఁ గాంచ
తనదుదేశముఁ దనయూళ్లఁ దనదుజనులుఁ,
దానుఁదనరెడ రాచంద్ర తారకముగ. 135

మ. తరమే యేరికినైన నిట్టిపదవుల్ తా మున్ని జన్మంబులన్
వరుసం గాంచుచు నట్టిపట్టులమహా భస్మాంబునుక్ త్రానిధై
కరమామోదము గల్గియించుకకళం కంబైన లేకున్న నే
పరగుం గామ్రుత జీవుఁడై వెలయునా భాగ్యంబు సామాన్యమే? 136

శా. వేదాంతంబులు పన్యసింపనయిన న్వాదాలు వర్ణించిన
న్వాదాలందుఁ బ్రవీణతంగనిననే వాక్యార్థము ల్వ్రాసినం
గా దేఁబట్టపరీక్షల న్గెలిచినం గ్రైవారము ల్పొందినన్
మీఁదం గీర్తి శరీరుఁడై వెలుగనే మేల్గాఁగ నంగద్గదే? 137

ఆ. మాటఁజెప్పఁగలరు మాటునఁజూచున,
బూటకంబులాడి మాటమునుచు
పాటుకొని ధర్మ పాటన మున్నాన,
నే టెకింగి చేయు నేఁ గనిరె? 138

ఉ. చెప్పిన రామకృష్ణయయుఁ జేసినపిచ్చయ యట్టులుండఁగా
నొప్పగనున్న దిద్దియని యూహనుగాంచి ముదంబునంది బ
ల్మెప్పుగఁ జెప్పికోఁగలుగు మేమునుమీరును వీరువారలు
న్నొప్పఫలంబుఁగూర్చికొనఁ గూడునెయింతటి మేల్మియేదిలన్? 139

చ. తెలిపిరి కర్ణుఁడున్నిబిద ధీచులు దాతలటంచు నెన్నొ మే
న్వలిచియొసంగిరంచునది వాసియె? మేనును బ్రాణమీయఁగాఁ
దలఁతురె డబ్బుదాచుకొని దానికిసీయవిసోలవంచు నా
విలువగలట్టి దాధనము పిచ్చయ వెచ్చముచేసెఁ బూర్తిగాన్. 140

ఆ. ధార్మికునకుఁ గాని ధర్మంబు కనరాద,
టంచుబుధులు చెప్పు మంచిమాట
ఇతఁడొనర్పఁజెప్పు వితరణ వివరణ,
మెల్లఁగనఁగఁ దెలియు నెల్లరకును. 141

చ. ఎవరికిఁజిన్ననాఁడు భరియించెడి పెద్దలు లేకయుందురో
ఎవరుపరులమున్దయ వహించియుసాకిన మన్కిఁగందురో
ఎవరికి నాపదల్వొరుస నేర్పడుఁజిన్నతనానవారెపో
ప్రవిమల ధర్మరక్తియును భక్తివిరక్తియు ముక్తిఁగంద్రుసూ. 142

తే-గీ. ఇట్టిపద్ధతిలో కాన రట్టికాదె?
గట్టియండలు గలవారి గుట్టుఁదెలియ
పుట్టుగతులింక లేకుండు నట్టిదశలె,
పట్టిచెడుచున్న విధమునున్నట్టు కనమె? 143

కం. మనపిచ్చయ వృత్తమువిన, ధనికతయొండట్టులుంచి తక్కనవరయం
గనెయిట్లాతఁడుకావలె, ననిమెపురాకృతముచేసి నట్లనిపించున్.

ఉ. కొందఱు పూర్వకర్మమునఁ గోపముఁజెందుచుఁ గొట్టవత్తురే
మందము వారిసాహసము నజ్ఞతగర్వము ధూర్తులక్షణం
బెందునుగానరాని వని యెంచఁగలంతవియానదే మనన్
డెందముఁజేరి కర్మమె నటింపఁగఁజేయును వారినమ్మయిన్. 145

తే-గీ. పూర్వకర్మాను గుణముగా నుర్విజనులు,
మంచియును జెడుగు లనుభవించుచుంట
నాటకంబట్లు కనుచున్న మాటమఱచి,
బూటకంబులు సెప్పికోవాటమా? కట! 146

ఉ. పిచ్చయ పిన్ననాఁడె కని పెంచినతల్లి పరాంబ పాదముల్
మచ్చికఁ గొల్వఁగాఁ జనిన మాతృవిహీనత నొందియెవ్వరో
యిచ్చగలారు చేర్చి భరియించినఁ గాలము నెట్టికొంచుఁ బో
వచ్చును లెమ్మటంచ నెడి వన్నె ఘటించెను బూర్వకర్మమే. 147

ఉ. దానినిబట్టియేర్పడెని దానముదీనను బుద్ధిసిద్ధమై
తానఁగ వచ్చు స్త్రీలనుని గర్వమునంగని యన్నయన్నయం
చూనినశ్రద్ధఁ గోఁ బిలిచి యొప్పుగ వారల ప్రీతిఁ గొందఁగా
నైనవిధంబు నొప్పడిని నగ్గియడంకువ యౌనఁగ దాధరన్. 148

మ. పదియాఱేడుల ప్రాయమప్పుడు మహా పత్తింగనె వేళరా
సదయుండౌ జనకుండు శంకరని వాఁ సంబుబ్రవేశించె నం
పద లెన్నున్నను బాధ్యతల్గలిగిచే పట్టంగ లేరుండ మిం
గడ దీనత్వము దాపరించుమది జంకం బూర్వకర్మంబునన్, 149

ఉ. ఇందుల నేర్పడం గలిగె నెంతయొ యోరుపు నేర్పు నేరుపు
ల్మందత మాయఁగాఁ దనకు మాన్యులకన్పడ నైనవారికి
న్వందనము ల్పొనర్చుచును వారల దీవనలందు చుండి యా
పొందికలం జరింపఁగను పోడిమి నేని పుణాత్వముంగనన్. 150

సీ. తల్లిదండ్రులకుండు దండిప్రేమముగల
యట్టిబంధువు మేన యత్తయొయని
జగమెల్ల నెఱిఁగిన సంగతియాటచేఁ
బిచ్చయ్యకండగా వచ్చుననుచుఁ
దండ్రియే యూహించి తగుననిపులవర్తి
పరదేశయాభిఖ్యు పడతినైన
సోదరి వేంకట సుబ్బమ్మ నీకొల్పి
తత్పుత్రి నిజపుత్రి దారఁ జేసె

తే-గీ. కోడలయ్యెను దనమేనగోడలె యన్ని,
యల్లుఁడయ్యెను దనమేన యల్లుఁడేయని
యన్నయును జెల్లెలానంద మందుచుండి,
బెరుకు లేకుండఁ బరగిరి మురిపెమునను. 151

చ. తమజనకుండు వోసయినఁ దద్ఘనదుఃఖముఁ బాపికొంచునే
క్రమమున నోమెలంగఁగనఁ గాసతి వేంకట సత్యనాగర
త్నముజతపడ్డఁ దద్గతము సన్మతియాపెగుణాల ముద్దునం
దమినిహా సౌఖ్యముం బడసె ధార్మికపాలికి దల్పమేకదా. 152

ఆ. కొలఁదికాలమిట్టి యలనాటుకాఁగానె,
కాంతకానఁ బడియె గర్భవతిగ
సకలలాంఛనములు సక్కఁగా జరుగుచు,
మాసపూర్తియాయె మానవతికి. 153

మ. అనుకూల ప్రసవంబాగి జ్జరిగెనస్దానంద పాథోర్మిలో
మునుకలై వచిరి బంధుమిత్రజనము లున్మద్దైన పుత్త్రుండువు
ట్టెనుబిచ్చయ్యకుఁ గష్టముల్వెనుకఁ బట్టెన్నుండు మేలోసటం
చనికోదంపతు లాత్మలం గనిన యాహర్షంబదేపాటిదో. 154

ఆ. పాడుపూర్వకర్మఫలమదెందున్నదో,
యేదికొనుచు నటకె యెటులఁజనెనో
వారువీరెఱుంగఁ బేరైనఁ బెట్టలే,
దట్టిపట్టి నిల్పి గిట్టనెట్టె. 155

ఉ. కామమొ మోహమో యెదియొ గర్భవిషాదము మిక్కుటంబుకాఁ
గామమకారముం బెనిచి గాముగఁబీడయొనర్పఁ గావెతా
నీమముతో నెదిర్చినది నిల్పిజయించెను దద్వికారముల్
ధీమహితుండు పిచ్చయ జితేంద్రియతంగని పట్టుటెక్కనే. 156

ఉ. అంతటనైనవీడక మహాపదముంచెనె పూర్వకర్మమే
చింతకొకింత యేఁదెలిపి చెందదెయేమన వచ్చునక్కటా
కాంతయనుంగు నెచ్చెలి వికాసపుముద్దుమొగంబుగల్గున
య్యింతియుఁబాసెఁబిచ్చయ నహీనమనోవ్యథయావరింపఁగన్. 157

ఉ. ఎంతధనంబుగల్గిననుఁ గొంతటిమంచిగుణంబు గల్గినన్
శ్శాంతియు దాంతి యెంతటివిశాలతగల్గిన నైనఁ గల్గినన్
భ్రాంతులడంగనైనను విరాగములుప్పతిలంగనైనఁ దా
నింతయు మానకంతయు వహింపఁగఁ జేయును గర్మమూఁదటన్. 158

మ. అకటా పిచ్చయ భాగ్యహీనుఁడఁ బురా హా! యొగ్గులెగ్గుల్ తిరా
సుకరాన్నప్రద తల్లిభాగ్యకరుఁడై శోభించు నా తండ్రి నం
శకరుండై వెలుగొందుపట్టి తుడకిచ్చుట్టిచ్చి పోషింపనా
• వికచాబ్జేక్షణ పత్నియుల్గిరని వాగ్వైరప్పుడో దాగ్నఁగన్. 159

కం. అన్నా! కడుఁబిన్నవురా,
యెన్నాతినో కట్టుకొని వహింపుమి సుఖము
వెన్నాఁడు లెట్టు తలఁచిన,
నన్నంబిడు వారువల నె యనికొంద లనన్. 160

కం. అన్నియు విని యెన్నికఁ గను,
చున్నమదిం దిన్నసైన యూహా ఘటింపం
గన్నాఁడు పిచ్చయార్యుఁడు,
విన్నారలు వింతపడఁగ విన్నాణముగన్. 161

మ. కలదే నాకిఁక సౌఖ్యకాలమిలపైఁ గాంక్షించి గేహాస్థిన
స్ఖలియింపంజనునే విశేషపదవుల్ ప్రాప్తింబు లేదన్నసి
లలనారత్నము పిన్నప్రాయమున నేలా పోవునో కొంకక న
చ్చెలి నేఁగూర్చి కొనంగసంగ నపుడు న్నిష్టించుఁ గష్టంబులే. 162

కం. కనలేదా మజ్జనకుఁడు,
మనుకోసియుఁ బునర్వివాహమును జేసికొనం
గనెనేయని కొను సుఖమును
దన పేరిట నాపెనిలిపి తరలెను గాదే? 163

మ. భగవంతుండిఁక మీఁదనైన విటులకా ర్యాన్యాంధ్రయుండుఁగా
నగుకాలంబున 'నీదుమాటలును లెక్కా? పోర' యంచుఁ గాఁడుచుఁ
దగఁజూడన్నిగలాగఁగాఁబడెడుఁగా దేవేశు సచ్చాసనం
బగునా? మానవమాత్రునూహలగునా? యత్యాగ్రహేలన్ వ్యాఁగదా.

ఆ. నాఁటనుండి నాకు వాటంబు గానండ,
వైనమేనయత్త యడలు గర్భ
దుఃఖమట్టులేద నోరనయి యోనుండఁ,
దలఁపవచ్చునొక్కొ తులువ నగుచు. 165

ఉ. వారమితంబుగాఁ గలుగు ప్రాయముఁ గాంచిన దంపతుల్సదా
కూరిమిమించుచుం జెలిమిఁ గూడియొనంగుట చెల్లఁగాననే
వారుఁబు నర్వివాహముల వారవిశేషముఁ బట్టితిన్న నా
దారులనొప్పఁ బోరదియ ధర్మము బ్రాహ్మణ నైస్యులందిలన్. 166

ఉ. కానకబుద్ధిగ్రేఁదినఁ గామరుపెండిలిఁ జేసికొన్న వా
ర్తైనమృతుల్ల దంగనలు వ్యాకులపీడిత లైకురూపముల్
పూనిచరింతు రెందఱో విభూతులుదోవతు లెచ్చువెచ్చమా
నేనయ వేత్తలైన నది యెంతురెయుత్తమ కార్యమంచిలన్. 167

ఆ. అనుచుఁదోఁపనైన ననురాగములురోసె,
నింకఁదోఁడువ్యాధి యంకురించె
అద్దిబలపడంగ బుద్ధియు స్థిరపడెఁ,
దగవెఱఁగెఁ దన పినతండ్రి వలన. 168

కం. తమవారు చేరియొనరిం,
పుమియోపిచ్చయ్య నీవు పుత్త్రిస్వీకా
రమనుచు బోధించిననా,
భ్రిమలను బడకిల్లితుదిని: శాగుగఁదలఁచెన్. 169

ఉ. ఎన్ని పురాణముల్మఱియు నెన్నికథల్వినఁ నైనఁబూన్వలం
దెన్నికఁ గన్నవారు పహించుపఁగఁగోరినఁ బుత్త్రిసంపదం
దిన్నని సత్తపంబులును దేవహితంబులుఁ జేసిపుత్త్రిలం
గన్నటులుండుఁగాని యెటఁ గానము వ్యాజ్యములాడుదత్తతల్. 170

ఆ. వానిమంత్రములను వర్ణించిచూచిన,
మాఱుముల్లు వేయు తీరెయంట
అట్టిమాఱుముడుల వ్యర్థపుఁబని మేలె,
లోభియెఱుఁగుదాని శోభమెఱుఁగు. 171

కం. ఏనికొ యే జన్మమునన్,
తానప్పులఁబడ్డవాఁడు దానిందీర్పం
గానై యీ పేరునఁగొని,
యీనగునీ నగులమారి యీవియ్యఁ దగవే? 172

శా. నాకేపుత్త్రుఁడె సంగమైన దశయున్నంబుట్టి నాపట్టియై
లోకంబున్విడి యేగ నేమిటికి? బాలుండిలిఁ గంబోకటా!
నాకాంతామణియుం బరంబుఁగను గే నాయంబు? నాకిఁకన్
లోకభ్రాంతులు సెంకఁగా నగునె వీలుంబాలు లేకుండఁగన్. 173

శా. పైపైచ్చెచ్చుజ యేసు పట్టఁగనుచు స్పంధంబు లింకుంచికో
లోపంబానుదయాంబికా ధవుని నాలోచింతు ధర్మార్థముల్
పాపౌ నాకిఁక ధర్మమే యదియెసం సాధించు సత్కీర్తి సం
చాపట్టంద విరక్తిన్నా నెమదిలో హార్గంబు పెంపొందఁగాన్. 174

ఆ. అబ్బురంబె? తొలుత నడఁగువపైనోర్పు, నంతనాతఁ తేగ్ర యాతనగ్రస్తు
లోదవెతొ ద్రవిట్ప్రి, నార్యసురావస్థ, లబ్బ స్థనాలుగా త్రివములు,
ఆ. ఇఁక నోదవదగిన యకమ్మమోకృష్ణ, శంకలున్న? మదికఁ జంకులున్న?
పొంక మొప్పనేక లంకెంబులుండవు, లంకెలుడిగెను కింకరుఁడుగ.

కం. ఒకనాఁడు రామకృష్ణయ,
సుకుమారునిఁ బిచ్చయూఖ్యుఁ జూడఁగఁ బోఁగా
నకళంకభక్తి నాతఁడు,
ముకుళిత కరకమలుఁడగుచు మునుకొని యనియెన్. 177

కం. బాబాయి నన్ను దిద్దితి, సేబాసని లోకులెన్న సిరిఁ ధరఁ గలుగుం
గాఁబోలు ననితలంచితి, వాబలమున సేనుగందు నడియ పదమున్.

కం. నీవెఱుఁగని ధర్మములును, నీనెఱుఁగని కర్మములును నియతములందు
న్నీ వెఱుఁగని మర్మములును, లేవనినమ్మి నను మరచలింపదునారా.

చ. ఎవరెవరెవ్వియో తెలిపి రెంతగనోయిహ సౌఖ్యకాముకా
వివరము ముద్దుగాని యట నెట్టియొ లేని నరుండనామగిం
దవులు నెయా వికారము నిదానముగా నద నంచికాంచితిం
[illegible] 180

కం. అనవిని పినతండ్రియును, న్వినమెన్నఁడుఁ బెద్దలనఁగ వినపీవనియీ
వనితద్బో ధకుభిన్నం, బొనగూర్పఁదలంచి తెట్టులో నాఁగానే. 18

ఉ. పిచ్చయరామకృష్ణ యకుఁ బ్రీతిజనింపఁగఁ బల్కె-నిట్లునే
నిచ్చలునీసుబోధల వినిర్మలచిత్తుఁడనైన దూఁడఁగా
వచ్చినకష్టముల్ తగిన వన్నియఁగూర్చెను ధర్మనిష్ఠకే
మచ్చునేరు చెప్పవిన మానసమొప్పదు స్థైర్యమేర్పడెన్. 18

కం. వినలేదే యింద్రద్యు, మ్నునిచరితముఁ గీర్తిచేహమునుబొందినయ
ఘనులకు నీడేమందురు?, తనయామలిటుధరింత్రి ధర్మమొవరహా

కం. లోకోపకార విషయము, లేకొన్నియొనర్పనైన నెన్నికఁ గాంచుఁ
గాకతెనితిరిగి చూనఁగ, నేకోరంజేయుచున్న యెనవుగుగునకో. 18

చ. ధనముఘనంబుగానొనర ధర్మమొనర్ప వరంబగుంగదా
మనముస్థిరంబుగాఁ దనర మర్మమెఱుంగ గుణంబగున్నదా
ఘనమగు తెల్వికూడఁదగు కర్మములన్నర వేర్పనోనుదా
జనములలోన నెత్తనొక జన్మమువిట్టులఁ గాంచనో వృథా. 18

సీ. తగినపాటే లేక ధనమొన గూడెను
దగినపాటవ మున ధర్మ మొనర
నగునట్లు నీయంతఁ దగియుంటిమొక్కొక్క-
నవునట్టి కష్టంబు లనుభవించి
వలసిన యొక్కొక ల్కలిగించి కొంటిని
పీడని రోగముం గూడియుంటి
భ్రమలువాసెను దీఱె బాధములవిరక్తి
శక్తివంతంబులు చక్కఁగఁదగు

తే-గీ. నన్ను సృష్టించి నాయీశు పన్నగడనె,
యిన్నియిట్లయ్యె నను యీశి నున్నవాఁడ
నెన్న నాతని యానకు భిన్నమున్నె?,
నన్నుఁబోనిమ్ము మదినున్న తెన్నుఁబట్టి. 186

కం. అనియిట్లనేక విధముల, మనవులొనర్పంగ వినియు మానసికడఁకం
గనిపట్టిబాబు వలికెడిఁ, బనియెట్లొనరింతువిట్లు పడియుంటివెనా

కం. మనమునఁదనకుంగలయూ, పనులుఘటింపంబడంగ బ్రాయుమనేవా
నినిఁదగు వారొనరించెద, రనువాతయుణంబులందు ననిపనిఁ బూనెన్.

తే-గీ. తనకుఁదోఁచిన దంతయుఁ దనపితృవ్యు,
నడిగితనకును దోఁపమి నతఁడె చెప్ప
వినియు వ్రాసిన మరణశాసనముఁ గనుఁడీ,
పరగునీపుస్తకము తుదిపొరట లందు. 189

ఉ. జ్ఞాతులకీయ మిన్నలము కల్గదటంచు వినంగ నోటనా
నీతముఁబట్టి వారుధన నేతలెమైన నొసంగఁ గొంతగాఁ
బ్రీతినిదన్నుఁ జేరితన రీతులకున్నగ పొందినారిటా
యాతెగలందఁ జేసియిడె నర్థము వారల కర్థమిద్దగున్. 190

కం. తన వారలందు ముఖ్యము, గన నాథలకింక వృష్ఠకాండంబునకుం
దన సేవ కావళికినిం, కనుహితులకు వెజ్జలకును గనుఁ గొనియిచ్చెన్.

తే-గీ. పూర్ణికగురుని కొనర్చిన పూజఁ గనుఁడి,
ఒసఁగెఁ బ్రదమపురోధకు భూమివసతిఁ గనుఁడి
గోపదేవాలయపు నిత్య దీపవసతి,
గోగణగ్రాస వసతియుఁ గూడఁ గనుఁడి. 193

సీ. ఘనపట్టణంబున నొసగూడఁ జేసిన
ధర్మశాలకు నిచ్చెఁ దగినయట్లు
పల్లెటూరికిఁ జెల్లు పల్లెకూటపు నిల్లు
చూడవీలగుచేసెఁ గూడనట్లు
వృద్ధనిర్మితము జీర్ణోద్ధారణముసని
యమరఁ జేసెను విష్ణునాలయంబు
తాతదండ్రులు పుట్టు తావక లంకత
సందసర్గించె శివాలయంబు

తే-గీ. పెద్దలేర్పడఁ జేసిన పెద్దచెరువు,
హస్తముద్దగు మొల్లత్రో సమరఁ జేసె
అరయఁదనయుత్తర క్రియలాచరికములు,
జనులుగను నన్ని యుద్యాన గనుఁడి. 193

ఉ. పిచ్చయబుద్ధియోగ్యత లభించునె వారికి పేరికూరకే
పెచ్చుగవాఁగఁదూఁగెదరు పెద్దలలక్ష్యము చేయఁబోరు తా
మిచ్చకుఁదోఁచినట్టుతిన నీకొనుచుందురు పిచ్చివేసముల్
బొచ్చులుబట్టకట్టులును బొట్టులుమార్చుచు వేయుచుంద్రిసీ. 194

ఉ. పెద్దలుతిన్నఁగాఁ దినక పేరిచికూరిచి దాఁచియీయఁగా
నొద్దనదున్నగర్వమున నొద్దికలన్నియు మాసిపోవనా
బుద్ధులు రేఁగ పోమరులు బూతులు వాతఁగ లారుజారులుం
బద్ధులువల్కువారు మఘపాయులు జూదరులౌటకానమే. 195

చ. తనకునుదూరుక్రంతకొఱఁ దండగఁదామెడఁద్రోలుఁగట్టకొం
చునుమినుకంగదూరనగు చొప్పునగూడుట మెట్టులయ్యయో
తనుఁదరియింపఁ జేసికొను దారులెఱుంగక దేశముద్ధరిం
తుననుచు విఱ్ఱవీఁగునల దూబరదిండికి బుద్ధిబోద్దఁటే 196

ఉ. కూలికిఁదావిసంబుఁదిన గోరెడియాజ్జనముం బొనర్చుచుం
జాలిమొకించుకే నెఱుఁగఁ జాలనిగుండెలు గల్గియజ్ఞమ
ర్త్యాళిని రేపి తద్ధనము లందుచు వారల విచ్చియేడ్వఁగా
లీలగఁగాంత్రు పెద్దలను లెక్కనుగంద్రున యంబిఁకేడనో! 197

ఉ. ఎందఱు తిన్న బందుగుల కెందఱికిష్టఁగొఱంత నొందదా
పొందికఁ గన్నభాగ్యమది పూర్వులకీర్తియు మాసిపోవఁగాఁ
బొందయియేని పాదములొ పట్టెడికొల్వమరంగ నైననే
చెందుఘనత్వమంటయదె శ్రేష్ఠముసంటె యిదేటి ధర్మమో! 198

ఉ. పాపముఁగూర్చు వృత్తులని ప్రాజ్ఞులుమున్నొనరింప మానిర
ట్లోపనియూపను ప్రకృత ముత్తమజీవన సాధనంబులై
లోపములేక శోభిలఁగ లోకులుమచ్చున మున్గినారొకో
చూపఁగవారు డాబదియు సుష్టుగఁగంప్రెనయం బెటుండునో. 199

కం. ఇటులెటుల నొగడియించిన,
పటుతరధనవిభవమొప్పి ప్రాజ్ఞుల మనికొం
చటనిట నెందఱు లేరిం,
తటినిస్తుణమబ్బఁగనిరె తగవ్రులిఁకేలా. 200

చ. జగమను నాటకంబిదివి శాలముగాఁదగియుండు నిందులో
నగపడుఁ బెక్కువేసము లిఁకేఁడఁగఁ గూడిన యాటలాడునిం
పుగనవియుండు నొండొరులఁ బోలవు కొక్కెడ నైగ చిహ్నముల్
తగియుఁగనంబడుం దెలియ దైవవిచిత్రము లిట్టులుండెడిన్. 201

ఆ. నాటకంబునందు నానావిధంబులౌ, పాత్రలుండునట్లు పరగుచుండు
ఎవ్వియెట్టుతగునొయవ్వియట్లయుండు, మాఱ్పబడవ నెట్లుతీర్పఁబడిన

కం. ఆడుది మగవాఁడగునే?, ఆడుదిగానగునె పురుషుఁ డావిధముననే
గాడిద కాకంబగునే?, గాడిదగానగునె కాకి? కావట్లునదా

ఆ. సజ్జనుండునుండు సరసనే వానికిఁ,
గఠినహృదయుఁడుండుఁ గనువిచిత్ర
మరయఁ బ్రాజ్ఞుఁడుండు నట నెమూఢుఁడునుండు
వెలుగెనంగుఁ దమము వెలయు నటనె. 204

ఆ. మేలొనర్చువారి లీలనొక్కెడనుండఁ, గీడొనర్చువారి గొడునుదగు
పాలొసంగునావు పరమాస్తతవహించి, తేలుకుట్టుబాధ దాలుఁజెట్టు.

కం. పిలిచియొసంగెడిదానం, బలరెడినెరదాత తగిన యాతనిఁగన్నం
దలపడియుంటం జోరఁబడి, కలదేదోదాఁగిలించుఁ గావోయుండున్.

కం. శాంతముగాభాషించును, జింతపడుంబగులు బాధఁ జూడఁగసుజనుం
డింతయుజాలిం బొందక, పంతంబునఁగుజనుఁడారులఁ బాధించుఁగదా.

ఆ. తనకు లేకయున్నఁ దానేడనో తెచ్చి, పెట్టుసుజనుఁడెల్ల పేదలకును
పేదగీదలేదు పెట్టఁడు వొయ్యఁడు, లాగు వారినుండి లాగుజనుఁడు.

ఆ. తాను నొచ్చియైనఁ బూనుఁ బరోపకా,
రమునొకండు తగిన క్రమముగాను
ఎవ్వఁడెంత నొచ్చి యేదెట్టు పోయినఁ
దనసుఖంబె చూచి కొను నొకండు. 209

ఆ. సదయుఁడగుచు నొకఁడు జగదుపకారము,
లరుపబూన వాని సరస జేరి
యేవొ మాయమాటలివియవి చెప్పుచు,
మోసపుచ్చు నొక్క దోసకారి. 210

ఆ. పాపమనుచునొక్కఁడాపదకష్టమో, దరకిఁజేర్చి తాఁగృతఘ్నుఁడైయు
వానిమనసునోవ నానష్టులయ్యెడి, వన్ని చేయుఁగాఱు దున్నపోలె.

మ. తరమాదుష్టుని దౌష్ట్యము ల్నమసిపో దారుల్ఘటింపంగదు
స్తరమాకామల యీఁకలన్నలుపునో సాధించి శోధింపఁబో
తరమానీతము లన్ని మానిమనుకై తాఁబాపికాఁ గాననం
తరమానారక బాధలొందునపుడా ధారంబొకేడ్పే కదా. 212

కం. ఒకజంతువు వేఱొకదా, నికిశత్రువుగాఁజనించు నియతిని గాఁబో
లకటా యొకమానవునకు, నిఁకనొక్కఁడుగిట్టకుండు నేమనవచ్చున్?

ఆ. భజనచేయునొకఁడు బహుశ్రేష్ఠమదియను
భోజనంబులిడును బూజసేయు
గొప్పదనుచు నొకఁడు చెప్పువేదాంతము,
ఏమిలేదుసర్వమేకమనును. 214

ఆ. బ్రాహ్మణునకునొసఁగ బహుపుణ్యమనునొక్కఁ,
డదియెపాపమనుచు ననునితరుఁడు,
గుడ్డివాండ్రకీవి దొడ్డకార్యంబన,
నదియెమిగులదోసమనువినఁగనె. 215

ఆ. విగ్రహంబుఁబెట్టి వేడ్కఁబూజింపఁగా,
మేలటంచు నొకఁడు చాలఁజెప్ప
దానికంటెఁ జెడుగు కానరాదింకొండు,
మానుఁడనుచుఁ జెప్పుఁ బూనునొకఁడు. 216

కం. అతిశయమేదియొతనకు, న్నతపదవినొసంగెననుచు నమ్ముచుఁదానే
యితరులమేల్మిగణింపమి, జతపడ్డంబొందకున్నె శాశ్వతహానిన్.

ఉ. ఏదియొమేల్మిఁజెందియిల నేర్పడనైనదొ కొక్కవస్తువా
మాదిరిసావకాశముగ మానసమందుఁ దలంచి చూడనే
ప్రోదిగనెల్లఁదేటపడి పూసలుగ్రుచ్చిన యట్టులొప్పెడిం
గాదనియెల్లరన్నిగులఁ గామదిఁగోరుట తప్పుకాదొకో. 218

ఆ. మల్లెపూవుతనదు మహనీయతగణించి,
మొగిరిపడినఁ గాంచి పొగడుదురె?

ముక్కుతక్కుఁ దనకు దిక్కెవ్వరున్నారు,
మెచ్చువారుఁ బరువు నిచ్చువారు? 219

ఆ. పంచదార తనదు మంచిని మదినెంచు,
కొంచునతిశయింపఁ గాంచునెవఁడు?
నోటఁగాకతనదు పాటింక నెటనున్నఁ
గడిగితుడిచి విడువఁగడఁగరొక్కొ? 220

ఆ. శాంతిమెచ్చు మందుఁ జొచ్చునప్పుడేని,
నంచుగర్వపడఁగ మంచిదగునె?
అరయువారె తన్ను నారోగ్యవంతులు?,
గూటఁ బాఱనైతు కేటికనుచు. 221

ఉ. ఎంతయొ గౌరవంబుగల యిట్టివెయిట్టులఁ జెప్పనయ్యెఁదా
మింతటిమేల్మిగాకయొక యించుకయేదొక నంగనైనన్
మంతులమంచుఁ బొంగితమ మాటయెపాటికి నెక్కఁగోరఁగా
వింతురుహేళనం బొరులు వింతగఁగాంతురు ప్రక్కవారొగిన్. 222

కం. సంపదలను నవిజగమునఁ, బెంపుగఁగల వొకనికొకటి పేరక్కంగా
నింపుగనొకరొక్కరిఁగా, వింపఁగమర్యాదఁదామె నెసఁగుదురుగదా.

ఆ. ఒరునికిచ్చుఁ బరువుపరు వెఱింగిన వాఁడు,
తనను బరువుచేసికొనున ధముఁడు
పరులకిట్టులేరు పడఁజెప్పుదురెతాము,
కన్నుగానరకట గర్వమునను. 224

కం. మఱియేవోసం పదతగ, మఱపించును ధర్మములనుమదమొక్కంచు
న్నరి; యదిచదువేయైనం, బొరపడితిమనస్సహింప్రతి? పగగఁగొనదే?

ఆ. తప్పులెన్నియైనఁ దామొనరింతురే,
చదివికొన్నవాఁడు! చదువదగునె?
చదువునయముతప్ప నొదవించునే? యద్ది,
చదువుతీర్పె? కాదు, వదరునేర్పె. 226

కం. జనుని గుణంబును బట్టెమొ,
ఘనమగు సంపదయును గొఱగానిద యమ్యెం

గనుఁగొన ననుభోనరఁగ నగు,
మనుజున కెన్నంగ గౌనము మంచిదఖునసే. 227

కం. గుణసంపద యొక్కటియే, గణనీయముకానసన్ని కలవాఁడిలలో
మణిపరెరంజిలు లేమి, దృణముగ లెక్కింపఁబడును ధీమంతులచేన్.

ఆ. గుణమొకండు మంచికుదిరికఁజిక్కించుఁ, జెలువు ధర్మమెల్లఁ దేటగనదె
కానవచ్చునపుడు కలయర్థాంబెల్ల, నట్టివానియుక్తియగును సూక్తి.

ఆ. జగమునందుఁ దెలియఁ దగువిషయములెల్ల,
నున్న నేయ ముందు నన్నెగాను
ఎంచఁబోయ మస్తు రెన్నెన్ని యోయవ్వి,
యన్నికూడ నెన్న నవసరములె. 230

ఆ. మతములనుచు బోధ హితముగఁ జేసెడి
రెలమిఁజాలమంది పలుదెఱఁగుల
తనవిహితమతంబుఁ దామెచ్చికోవచ్చు,
తగదునింద పరమతమునుగూర్చి. 231

ఆ. ఎంచిచెప్పుసురుతరించు మార్గములను,
అన్నిమంచి వెయుగు నారయంగ
తానుజెప్పునదియె తగునని యనవచ్చుఁ,
బరులదధమ మనుచుఁ బలుకరాదు. 232

ఆ. జగమునకగు మేళ్లుచాల విధంబులు,
అన్నిపొగడఁ బడఁగ నవుపులగును
తా మొనర్చుమేల సామాన్య మన్నను,
హీనమనఁగఁదగునె యితరకృతము, 233

సీ. ఘనులుగేస్తులు నన్నుఁ బనివడి కనవచ్చి
తారూను దేశోపకారమునకు
నీనైశ్వ్యలేమైన నిత్తురేయని పల్కి
యాసలేమి నెఱింగి రోసమునను
కోమటుల్తెలివిలోఁ గొఱవడి యుంచుట
ధనమిట్టి వ్యర్థపుఁ బనులకిత్తు

దల్లపిచ్చుకగూండు లాయెన్లఁ గట్టిరి
మూండునాళ్లకే యవి పాడగుంగద

తే.గీ. అనుచు నేమేమొ పలుకుచు ఘనులు నవ్వి,
వారిమాటలు సరసము లౌదికి గుడు
కానినాకీ జగన్నాటకమ్ము జ్ఞప్తి,
దగిలె వినంగానె మిక్కిలి నగవు వచ్చె. 234

చ. వెనుకటివారి ధర్మములు వేడ్క నొనర్చురు విచ్చు యాత్రల్యఁజే
పనులిపుడుండు వారలకు బాగుగనుండవు నీరి ధర్మముల్
మనమున నెంచిచూడనొక మహాదిగ్శ్రేష్ఠము చేయనగినవి
జనులకు నవ్వి యుఖ్యియు సజంబుగనుండవలెంగదా సదా. 235

తే.గీ. కాండుపిచ్చియ్య యీకాల గతుల వారు
చిత్రపటమైన లేమ విచిత్రమిదియె
వ్యాలిటలుటనో దారిశేసి పుల్లానెళి,
కోటిశాలిసన వారలీ సూంగెనుండి. 236

తే.గీ. మహిని శ్రీమన్మథాఘాస బహుళమందు,
ద్వాదశీ శుక్రవారాంత యామమందు
మృగశిరోంతిమ పాదపు మిథునమందు,
శన్యుమస్సుపంచిచ్చయ్య జనన మయ్యె. 237

కం. తనువున గురుబుధచంద్రులు, ధనమున రవిమూండు శుక్ర ధనిలేకున్నతివుల్
శనిబుద్ధిని దగభాగ్యా, బుసఘ వేముగు గాక్క యెముసు భూసుఖసిడదాదే.

కం. హోరాలగ్నము మిథున మా, మూంచూరం బడియెసనసిజ శదియుస దే
వేత్రేమి లెక్క చిక్కదు, నూంట్లువి కించుసియు లేసమసు పూస్తపు నూల్

కం. గురుండస్తంగతుండయ్యెను, వసుసగఁ గంద్రద్వయము సుకొగ్గమూండెర
బరిదె నెలవరిదె త్రైకొని, సులెవులె చె చరదారగునరొ దమ మన తోదాగెను

తే.గీ. భృగువు పాపద్వయముఁ గూడి నెలనె త్రిశత్రు,
నింటనిట్టాల గురుశుక్రు లిరుగురుఁ జేడ
రాహువుం బడబుధ నేసిరదు రాహువు,
సంతసిమాత్రి మా జీవింప నెగ్గుంగా. 241

శ్రీ ...
తల్లాప బాలు బాలు మం ...

ఆ. కలిగెమాతృకారకత్వంబు భృగునికి,
జనకునింట రాహు వోనరెఁ గుజుఁడు
సరిగనుభయులకును సంబంధ పడనాట,
రాహు వాయెను భయ దాహకుండు. 242

కం. గురువీక్షణమునఁబుత్త్రుఁడు, పరగెగురుండస్తమింప భాస్కరజుండున్
సరిగాసుతునిలు సేరఁగ, ధరనిలువఁగవీలు లేమిఁ దరలెన్వడిగాఁ.

కం. కవికుజులు నీచతుల్యులు, తవిలిరిఫణిశిఖులిరుండ స్థానాధిపుఁడౌ
దివిజగురుఁడస్తమించెను, రవిజుడు స్థానమునుఁజూచు రమణి బ్రదుకునే?

తే-గీ. అలకుటుంబాధిపతి దాని వ్యయమునఁ బడె
రవియుటంకేరెఁ జూచుఁగా రవిజుఁడదియు
పాపకర్తరి యనసైన లోపముఁగనె,
నెట్టుసాఁగుఁ గుటుంబంబు మట్టుపడక? 245

ఆ. అనుజునింటనున్న దనుజగురుని మేల్మి, దత్తుఁజేసియొక్క తమ్మునిచె
రవివ్యయానఁ దక్షురక్కసులటనున్కి, మిగులు లేమికలిగెదగునెకాదె?

తే-గీ. మిథునలగ్నాన స్వస్థుఁడై బుధుఁడెసంగ,
ఎట్టులైనను గురువున్న యట్టులమర
భానుమూర్తియు వాక్కునఁ బరగఁగాఁడె,
ధర్మవేదియు వేదాంత మర్మవేది? 247

కం. ఒదవెఁగా హాళి యోగము,
పదునెనిమిది యేడులైన భాగ్యము జయముం
జమువును భోగముఁ గలుగుం,
గుదిరెడి సద్యశ మటంచుఁ గోవిదు లనరే? 248

కం. వరనాళ యోగ మొదరెను,
గురువశమున నించుకంత కొఱఁతైనను దా
గురుహితుఁడును సత్కార్యా,
చరణధురీణుండుఁ గీర్తి సంయుతుఁడు నగున్. 249

తే-గీ. పరగు మృగయోగ మెంతయో పటిమఁ గలిగి,
కర్ణుఁబోలిన దాతయౌఁ గాదె దాన?

మఱిసుయోధనుసైన నభిమానియగును,
అగుటనాఖ్యంబు చెప్పినట్టిదయ్యె సన్ని. 250

ఆ. అలసులాభయోగ మమరెనే ధనములు,
ఖ్యాతికలుగు ననెద రన్నదయ్యె
యూపయోగ మొప్ప దాపుగా సన్నంత,
వితరణంబుఁగీర్తి వెలయనయ్యె. 251

తే-గీ. చాలమందికిఁ దెలియని గోలయిదని,
దీనినింతట సరిపెట్టి పైనఁగడన
నైనవిషయంబు మారుపు దానఁబుట్టి,
నడచినట్టి క్రమంబు నేర్పడనచింతు. 252

తే-గీ. పరగనానంద ఫాల్గున బహుళపంచ
మినిలిఖించెను మరణశాసన మతండు
అద్దియెవరును గనకుండ [illegible],
యుంచఁబడియె రిజిస్ట్రారునొద్ద విధిగ. 253

కం. అలరాతున నైశాఖపుఁ దొలియష్టమిసోమునివిడిచి [illegible]
బలిమిగలకీర్తిదేహము, వెలయగ్గరిఁ [illegible]

సీ. తనయిచ్ఛ వచ్చిన ధర్మకార్యము లన్ని
కాపింపఁగానగు [illegible]
యేవురనియమించె నీప్రయోగమాత్రమె
కలవారు [illegible]
తనపినతండ్రులు ఘనులు విధాయకు
[illegible]
పెద్దతాతలు [illegible]
[illegible]

తే-గీ. కనఁగనగ్రాంగి [illegible],
యత్తకునుభ [illegible]
[illegible],
[illegible] 254

ఉ. కానిమహాపకారకపుఁ గార్యములందును విఘ్నహేతువు
ల్కానఁగనౌవిధాయకపుఁ గర్మముఁబట్టి ఘటించి యుండునా
గ్నానలలక్ష్మి కాంతయకుఁ గాలముతీఱఁగ నల్లమాసమం
దేనిటలాక్షుఁ గొల్వఁజనె నేమననంతయు మూలఁబట్టఁగా 256

చ. కలిగెను రామకృష్ణయకుఁ గాశికినేగుటయట్టి యప్పుడే
తలఁపులెవ్వెట్టు లున్ననల దారినిద్రొక్కిన వారెలేరయో
నెలలటరెండు పోనతఁడు నెమ్మదిగానిలు సేరికావెమున్
వెలసినశాసనం బపుడు వెల్లడిచేసె యథాక్రమంబుగన్. 257

కం. వీరును వారును గైకొని, రోరిమిఁగాపీలుకొంత యోజించిరితా
మేరీతినైన జేయఁగ, మాఱునోయదియనుచుగానిమమతలెయుడిగన్

చ. మిగిలిన నల్వురొక్కయెడ మేళనమాటయె లేదజేలనాఁ
బగతగు సన్నదమ్ములకుఁ బల్కులెలేవిఁక నున్నవారిలో
నొగిఁబరదేశి యాఖ్యుఁడు సమున్నత శాంతగుణుండు చింతయుం
దగుఁగద యొల్లపూనుఁబనిఁ దాఁబగఁదీర్పఁగలాఁడె వారికిన్? 259

కం. ఇఁకనున్న సుబ్బరావొకఁ, డకటా యాయన్నదమ్ములందుసలుగుచుం
దికమకలుపడియెనైనది, యొకపనియున్నేకపోయె నూరవినంగన్.260

సీ. తమ్మునపిచ్చయ్య ధర్మశాసనమంట
పనియయ్యె నాయని యనెడివారు
అన్నదమ్ములకుఁ బోరాటంబు రెట్టింప
నొనగూడె నిదియని యనెడివారు
వీరొ వారో తగ్గి వేఱొక్క రున్ననే
యగునేమొ పనియని యనెడివారు
అనుభవించెడివారి దైనభాగ్యముఁ బట్టి
పనులు జరుగునంచు సనెడివారు

తే_గీ. వితరణంబుఁజూపి యతఁడుపుణ్యమునొందెఁ,
బనులొనర్చి యందు ఫలమొరులకుఁ
బ్రాప్తమున్నఁగాని ఫలియించు నెట్లని,
యనెడివారుఁ బ్రబలి రాజనాథ. 261

తే-గీ. ఇంకమిగిలిన నలుగురు నవరసముయునఁ,
దగినయాతని జతఁగూడి తగువిధముగఁ
బనులునెగవేర్చు [illegible] త్తమ పద్ధతియని,
తలఁచియ స్వేష [illegible] 262

కం. అల రెడ్డి యాయుద్యోగ, స్థలమున [illegible] [illegible]
మెలఁగఁగ రాదిత రాస్థం, బులనను [illegible] .

కం. పనిమాని యర్థ వేతన, [illegible]
[illegible] దారవ సిమిగిలితి, [illegible]

ఆ. న్యాయవాదులుం బ్రమాదయుతముగా [illegible],
గోరికొంద మనుచుఁ జేరనగుగ
[illegible] కొంత [illegible]
వినమట సనయ [illegible] 265

తే-గీ. వర్తకులలోన [illegible]
[illegible]
[illegible] తమ్ముల [illegible],
[illegible] యుని [illegible]. 266

తే-గీ. దేశలాభము [illegible],
[illegible]
ఇట్టివ్యయములు [illegible],
[illegible]. 267

కం. పెద్దలుగడించి నదితిని, [illegible] మనులను [illegible]
దద్దయుఁ బ్రీతింగోరఁగ, [illegible] .

కం. అదికాదిది [illegible],
యదియిదియుం గాదటనుచు [illegible]
మొదలం గోరుచు [illegible],
వదలుచుఁ దాదక [illegible] . 269

సీ. పదినెలలాయెనే పనియేమి జరుగదే
లిమిటేష నేటికి లేదనెదరు
పనిచేయనప్పుడు పనిఁబూని యత్నింప
జ్ఞాతులకదియేల కానెనెదరు
పనిఁబూన నెట్లగుఁ బల్లకు ప్రాపర్టి
హక్కుందఱికిఁగల దనియ నెదరు
గుడులె కాకున్నను స్కూలులో రీడింగు
రూములో కల్పింపనేమ నెదరు

తే.గీ. చేరియందఱు మీటింగుచేసి యెల్ల,
నలుగురికినీఁగ నోటీసు బలమ నెదరు
తోఁచిన ట్రస్టీలమూలల దూరియిట్లు,
వాగసాఁగిరనామ కుల్యాగ దనుచు. 270

తే.గీ. ఎట్టులెట్టులనోకాల మిట్టులఁ జన,
నెన్నఁడును మున్ను వారినే నెఱుఁగకున్న
అట్టులనె నన్ను మున్ను వారరయకున్న,
నేగువెంచిరి తత్పురోహిత యుతులగుచు. 271

ఆ. ఇందునేగ నన్ను నెఱుఁగుటచే వారి,
తోడఁ జెప్పి వారిఁ దోడఁ గొనుచు
వచ్చియుందురనియు వచ్చినవిషయంబు,
విన్నఁజూతమనుచు మిన్నకున్న. 272

కం. వచ్చిన కార్యముఁ జెప్పిరి, సచ్చరితము వింటిమిగుల సంతసమూనెన్
మెచ్చుకొనిరి ననునేము, న్నిచ్చగుడిఁగట్టఁజేసి యొసఁగితి ననుచున్.

తే.గీ. అంతవారును మొదలిడి యట్టులిట్టు,
లేమొవివరించి తమకున్న యిచ్ఛఁదెలుప
యోగమునుబట్టి నాకది యొప్పికొనఁగఁ,
బుట్టనయ్యెను బుద్ధియే నిట్టులంటి. 274

ఆ. పరుల దానమెవఁడు పరిపాలనముచేసి, పరగఁజేయుదానిఫలితమెన్నఁ
దానొనర్చినట్టి దానికిరెట్టియం, చనిరిగా బెబుధులు ఘనమిదగును.

కం. అలపరులు శక్తిహీనులు, నెలంతలుగా వారివారి నియమితులగా
వలయున్నవ్రత ధార్మికులకు, వలదిమెనంస్థైనఁ జేయ వచ్చుంగాదే?

ఆ. అతఁడు చెప్పిపోయె నర్థమందించుచుఁ, జెప్పినట్లొనర్చి యుప్పొంగినను
కూడఁగానిపనియె వాఁడునొనరితన, మేమిచేయును తన పెంపతనమున?

సీ. విన్నాఁడ వారిన సన్నాఁడ నేనిట్లు
కన్నాఁడ మరునాఁడు కలపనులను
కానఁగాన విభయ మూనఁగాఁ జేసిన
నైనఁగార్యంబులిట్టి నాస్థనుంగి
ఉన్న నన్నియుఁ జేర్చి యన్ని యొన్నిక చేసి
కొన్ని యున్నికికిఁ గొనసాగ సంగి
తక్కనవన్నియు నొక్కమ్మ నరుసమ్మ
చక్కఁగా ద్రవ్యమ్మ జతపఱచుఁగ

తే.గీ. తారసిల్లె దురాశల వారిధ్రములు,
సోదరులద్వంద్వ యుద్ధపుఁ జోద్యములను
మూకలినాస్తుల వ్యాఘుల వ్యాకులములు,
ఎట్టులెవియైనఁ గార్యంబు నట్టఁబడియె. 278

కం. నతిదేవి నవరాత్రుల, కలపనులన్నియును బూర్తి గానందానఁబ
స్థలలెక్క ను నవమినివారలు కాగొక్క నుంగనిచ్చి ప్రపంచ రాముఁడయు.

సీ. నతిమహా శివరాత్రి నాఁటిపూర్వసు దిన
మందుఁ జెప్పియు గురునర్పనంబు
చెప్పిన చొప్పున నుప్పొంగాఁ జేయించి
యానాఁడు బంధువు నందఱిరిగ
ధర్మనత్రమ్ము మొదలగునట్లు కొనర్చి
సాయము వలయును వాయముసకు
రామకృష్ణయ్యగారి దేహమిరాలు నేఁ జెప్పి
యూతఁడంతను మున్న నీతముగను

ఆ. ద్వాదశీవ్రతంబు బ్రాహ్మణ భోజనం,
బులునుజరుపు సత్రమును వదలియుఁ

దానుగూడవాని దీననే చేయింప,
నానుమంటి నతఁడు నొప్పుకొనియె. 280

కం. గురుఁడివ్వటూరి కులజుఁడు, వరమతి వేంకటశివయ్య పదిదినములటన్
జర్గిపెఁబురశ్చరణంబును, నిరతమవిచ్ఛిన్న మదయి నెగడుతమనుచున్.

తే-గీ. అంత మొదలిడి యాఘాంగ్లు నాంతమువఱ,
కొప్పికొనిరామ కృష్ణయ్య యుత్సహించి
తనదుగృహమున జరిగిన ఘనవివాహ,
మునకు బ్రాహ్మణ భోజనములనిడెనట. 282

కం. వారిపను లూరకేసవు, ఘోరుపుగను నేరుపుగను నోగిఁదీరుపుగా
నేరున్న లేకయున్నను, దారికిఁబెచ్చినవిధంబుఁ దాఁగనెఁగానన్.

ఉ. నన్నును రామకృష్ణయ మనంబున నెక్కొను ప్రీతికల్మిచే
తన్నిరతంబు వీడక ముదంబున మాయిలు సేరవచ్చియు
చ్చన్నను గాన వచ్చుబుధ సంతతి మేటి గృహస్థ సంఘముం
గన్నకొలంది మీఱినగు కాంక్షఘటించెను మైత్రినెమ్మదిన్. 284

సీ. ఒకమాఱు రాఁగాంచు సకలశాస్త్రజ్ఞుల
వేదాంతవేత్తల వేదవిదుల
ఒకమాఱు రాఁగాంచు నున్నతోద్యోగస్థు
లందు వేఱ్వేఱుగ లందుఘనుల
ఒకమాఱు రాఁగాంచు సకలంబుగా న్యాయ
వాదులబహుళకళా వేదులనొగి
ఒకమాఱు రాఁగాంచు నుర్వీశ బాంధవ
ప్రతతివణిగ్వర వితతినెల్ల

ఆ. అర్థలాభమంద ననువారసి యెఱుంగ,
జాతకములు సూప సన్ముహూర్త
ములనెఱుంగ గ్రంథముల దిద్దఁజేసికోఁ,
దగవుతీర్పులందఁ దమినిటఁ దగ. 285

క. ఆపదకు నడ్డురమ్మని, మాపూనిన వ్యాధిమాన్ప మందిమ్మనుచున్
దోపనినయ సందేహము, మాపుమనుచు నడుగవచ్చు మనుజవరేణ్యుల్

ఆ. రాజకీయభాష రహించఁబోని సిరిహాని,
సంస్కృతాంధ్రములను జనులు వాసి
అనువుఁదెలిపి బహువిధావధానములను,
జేయనేర్పు మనుచుఁ జేసె వాని. 287

ఆ. అరయ వివిధ సభలసభ్యులకు తెలుపుచుఁ,
బలువిశేషములు నుపన్యసించు
రమ్యతను మఁ గోర రహించెను [illegible],
గృహముఁ జేర రామకృష్ణుఁ డనెను. 288

కం. పిలెటులనో దునిరిచి [illegible], యిలను గొప్పనైన మనుల [illegible]
జాలు మఁదురాలనిపినువని, నాలుకఁ [illegible] నుగుణ [illegible].

ఉ. తమ్ముని రామకృష్ణయును ధర్మనిష్ఠతో [illegible]
సామ్యగతించు సేర్పునను [illegible] ధనిక [illegible]
సమ్మతిచిక్క [illegible] మునుంగ [illegible].
దుమ్ముగ [illegible] నెగుడఁ దోలఁగ [illegible]. 290

కం. కనితిరిబాతక మితనిది, పనివడి యోఁ జప్పఁగ [illegible]
నోనరెంగద తెలిసితిరే, ఘనుఁడితఁడు [illegible].

ఉ. ఇంతఘనుండితండు ఋ నహించిన పుణ్యపుఁ [illegible]
సూతియు నంచి కొఁదగని [illegible] జనంబులు [illegible]
చింతను [illegible]
చెంత నెనంగి [illegible]. 292

కం. ఇదియది చెప్పమ నమునను,
సదసమునకుఁ గొనుచుఁ [illegible] జనస్వాము
విదితంబుఁ జేయ నుభయులు,
కెద లేకంబయ్యె సభ్య [illegible]. 293

చ. ఇదియిటు [illegible]
దొదవిన [illegible] పు [illegible]
పదమునుపంగ నయ్యె [illegible] గా [illegible]
గుదిరిక [illegible] గొ [illegible] సుంగ [illegible]. 294

సీ. ఒకప్లీడరున్మిత్రుఁ డొక్కఁడు కోరికో
 వడ్డికిచ్చు తనదు వరహితుఁగని
అప్పియనొప్పించి యాస్తికినువకయి
 యమ్మినట్టుల వ్రాయు నటులమర్చి
యిందఱుంగూడి మాయిలు సేరి యేమొకో
 మాయమాటలు సెప్పి వ్రాయనైన
తప్పువ్రాతలు వ్రాసి చొప్పించి సన్నంను
 నెవరిదారుల వార లేగిరంత
తే-గీ. వేలునాగ్గాయె నాయప్పు వృద్ధినొంది,
మొగముతప్పించెఁ బ్లీడరు తగవుమాలి
యప్పుకొన్నాఁడు దాఁగె నాయప్పులతఁడు,
ఆస్తికొనిద్రవ్య మిమ్మంచు నడిగెనన్ను. 295
కం. పరువరయఁడె మాటాడెడి,
తరబడి యరయండె యంత దయమాలినవాఁ
డొరుఁడున్నె యేమెఱుంగని,
సరిక్రొత్తగఁ బనుగొనర్చె సాహసియగుచున్. 296
కం. అరగాసె కాని యితరం, బరయని వానికిని తెలియ నగు సేపరుపన్
మరియాదసునత యోగ్యత, సరసత సుగుణతయుగీర్తిసంపన్నతయున్
ఆ. అక్కితగనిపొత్తు నట్లప్పుకలిగించు, పూర్వకర్మఫలముఁ బులిమి బుచ్చి
పరినేమియన్న నేమగు ననికొని, పిలరయుచునున్న వేళయందు. 298
తే-గీ. రామకృష్ణయ్య యాయాస్తి క్రయమొనర్చి,
సొమ్మునంగెను బ్రాణములొసెన్మనిక్కి
తెప్పరిల్లిన యట్లయ్యెఁ జెప్పనేమి?,
జన్మముండంగ మఱతునే సాయమర్థి, 299
ం. అదికారణముగ నేనా, సదయునకత్యాప్తబంధు సామ్యంబుగనై
యొదవినకార్యము గొనరుప,గుదిరితినిదితగు నకానెగుణగణనమున్

ఆ. అతఁడుకూడ సుగుణయుతుఁ డౌటనామాట,
విశ్వసింపఁ జొచ్చె విహితమదని
మాకునున్నదైక మత్యముం దెలియనే?
పనులుఁగూడ సేరు పడియె నిపుడు. 301

కం. తదాదిమ కృష్ణయాంబిక, భద్రాంబదినంబుఁ జేరుప [illegible] నరగృహా
చ్ఛిద్రము లెన్నికొనకని, [illegible]దతఁగర్గమునను జాలు నని చెప్పిరొగిన్.

ఆ. రామకృష్ణయార్య రమణి సోదరి పుష్టిఁ,
చిన్న నాఁటనుండి పెనుప నగుట
మోహపుత్రి నాఁగ ముద్దుగా నేర్పుష్టి,
పట్టిపెండ్లి చేయఁ బడియె నపుడు. 303

తే.గీ. ఎంతకాలంబుఁ బట్టెనో యెంతపుష్టి,
వైరములు [illegible] బందుగు [illegible]
అద్భుతంబుగ యత్నంబు లన్ని సాఁగె,
గొప్ప వైభవ మగునంచుఁ జెప్పికొనఁగ. 304

ఆ. అట్టిపట్టునందు [illegible] విననఁగ,
బడియెనతని హృదయ పటము [illegible]
బడఁగనయ్యె హితుల ప్రాపండఁగాఁ గొని,
సర్వ మెచ్చరికగ నిర్వహించె. 305

చ. వరునకుఁ గట్నమింతయని వారునుగన్నియ సొమ్ములిరలుం
దలఁచుగఁ జెప్పికోఁబడు విధంబిటనొప్పక వారియిష్టముల్
పరఁగిడిరీతిఁ జేసికొను శక్తి నెసంగను గార్యమెల్ల ని
బ్బరముగ నంతయుఁ జేసిన భావములాస్థత మించెయొప్పఁగన్. 306

కం. పౌరవాటిగ [illegible], [illegible] వేషవిధముగా
[illegible], [illegible]

సీ. సుముహూర్తము మొదలు క్రమముగా నాఁటి నుండి
దినములయ్యెను బంక్తి ఘనముగాను
ప్రతిదినంబు సహస్ర బంధుమిత్రజన
సంఘంబు దీనార్థి సాధువితతి
తగువారికిని వేలు తక్కువారికి నూర్లు
వరహాలు కొందఱికిని బంచఁబడెను
పట్టుపుట్టంబులుఁ గట్టుబట్టలు లెక్క-
పెట్టంగ వేనవేల్ పెట్టఁబడెను
ఆ-వె. పండితులకు వారి పాండిత్యముం బట్టి,
తరగతులుగఁ జేసి పరగ నొసఁగె
మోహనుజందెమున్న యెవరికైన రూప్యమ్ము,
మొల్ల వారలకును గొల్లగాను. 308

కం. కనుబీదనై శ్యులంటుతను, ననుగరంటువిగాహాడు గుసంటు లేమింతసం
చిన నెంచి యర్థశతమును, వసిఁగ నిత్యస్త్రహూమఁ జేరి వారికిని ప్పుఁ.

చ. ఎవరు నెఱుంగ కుండునటుల ప్పసి యుపిను శ్రేష్ఠముంచుఁదా
నెవరనవిన్న వాఁడెఁకను నిచ్చిన దేవి సదింపు మప్పుగా
నవియువి చేసి డాబునకు సంద ఱెఱుంగను బడాయి కొప్పుకోఁ
దిపురఁడు సర్వముంగనెడి దేవ్రుఁడటంచని కేఁ తలంచుటఁ. 310

కం. మెరమెచ్చుల దానముకొం, డెఱవేక్షిం చునను ఫలము తగ్గదు దిక్కు-
న్నర దాత గుప్తదానమొ, వరమనినియునదించుఫలము వారిగఁ గాంచున్.

చ. మురుగుల జోడులుం గ్రములు ముద్దుగుకంటులు వింతచీరలుం
బరగెడి కంఠమాల్సరిగ పట్టుమొకు లలము లద్దెకంబునన్
మెఱనెడి పంచెలుస్సరిగయు మేటిబనారసు పట్టుపుట్టముల్
కరమనురక్తిని స్త్రీహిత కాంతమఖామున ముదంబుఁ బెండ్లిగన్. 312

సీ. అంబలింగ మూర్తుల నాంజనేయుల కాసంగ
గృష్ణవిగ్రహములు వైష్ణవులకు
ఆర్యులకు స్త్రీర యజ్ఞోపవీతము
ల్మాన్యులకును జప మాలికలును
విష్ణులకును వగు విగ్రహరాజము
లెంక్ల-ంతుగలారికి గంగ చెంబు
లనుసరించిన వారి కడిగిన వస్తుల
[illegible]గినవస్త్రములును పత్రికలును

తే.గీ. [illegible] గనిన్నది [illegible]కొనిరి,
[illegible] మూర్తి [illegible]
[illegible]
[illegible] 313

కం. [illegible] బయలు దేరెడి చోద్యం
[illegible]యు విలాసము, [illegible] 314

ఆ. అలచతుష్టులారా నన్ని [illegible]
[illegible] కొనవలెకిచ్చెను, దండిన వస్త్రములును [illegible]

కం. ఆదాన [illegible] దానము,
మొదమునకు [illegible] ముకుటలో
[illegible] కనగా,
[illegible] ప్రవృత్త [illegible]? 316

తే.గీ. [illegible]
యనునుబల పిచ్చిపుట్టిన దంటయుంటి
[illegible]
యిచ్చునని పెద్ద లేయన [illegible]. 317

తే.గీ. సరసులికిఁ గని పిచ్చయ్య సద్గతికిని,
హేతుభూతంబ యగునని యెంచికొనిరి
బంధుగులు పండితులు హితుల్ పెద్దలెల్ల,
పొగడఁదొడఁగిరి యాతని పుణ్యమేమొ. 318

కం. వితరణము కవితగానము, నతిశూరత నేర్చికొనఁగ నలవడవరయన్
జతపడుపూర్వపుసుకృతము, కతన నైసర్గికములుగాఁ దగియలరున్.

ఆ. సిరివారిఁ జేరి వేసరి నేర్చికో, నెరుపు పెట్టినట్టు మెఱయుఁగాక
అవ్వి నైజములయి యమరిన సరులట్లు, లలరఁజాల రెట్టిబలములున్న.

ఆ. తెల్లవాఱ లేచి తెలివికొలఁది నాస్య, నమ్మినర్చి మిగుల నమ్మఁగూర్చి
తానుదినక యర్థియేనికిఁ బెట్టక, యుండువాఁడె కండు మొండివాఁడు.

ఆ. తెల్లవాఱ లేచి తెలివిచేఁ గనుధర్మ, నిష్ఠఁబూని తగుప్రతిష్ఠనూని
తాఁదరించి యొరులఁ దరియింపఁ జేయుచు, నుండువాఁడె కండు దండివాఁడు.

ఆ. ధనముఁగూర్పవచ్చు ఘనముగా దానిచేఁ,
మదముఁగూడ వచ్చు మైకమెచ్చు
అమరవలయుఁగాదె మైపెంపు ముఖ్యమై,
సుఖముఁ గూర్చుధర్మ సుగుణమొకటె. 323

ఆ. వ్యయమొనర్పవచ్చు వారకాంతాదుల,
ఘనవిలాసములను మినుకవచ్చు
పాత్రమెఱిఁగి యొసఁగు భవ్యగుణాఢ్యులు,
చిక్కఁగానరాను చక్కఁపుగతి. 324

ఆ. ధనముకలిగి కలిగి ధర్మగుణంబును, పాత్రమెఱిఁగి యొసఁగి పావనులయి
వన్నెఁగన్నవారు మిన్నగా నుందురు, వారికథలు జన్మతారకములు. 325

ఆ. ఇట్టిధర్మరతుల కేనాస్తుతవహించి, యుండియనుభవించుచుండియున్న
శాశ్వతసుకీర్తి జగమున వీరికి, నెలయఁ జేయనాకు విధియకాదె?

ఆ. కవినినేను నాదు ఘనహితుల్వీరలు, ధర్మరతులు నేను ధర్మహితుఁడ
ధనముకొల్లవెట్టి దానములీయంగ, సత్సంభావనబ్బి వన్నెయుడుపు.
ఆ. నాదుహితులవన్న నాపన్నగావన్న, కొలుపుచుండె నాకు మేలుకాదె?
ధనికుఁడిట్టికన్న ధార్మికుండగుసన్న, నింతకన్న జగతి కేదిసుగతి? 328

తే-గీ. చరితమీయది ధర్మార్థభరితమగుటఁ,
జదివినను విన్న నెపుఁడలు కుదిరికపడి
ధార్మికత దాన సౌజన్య తారకమును,
గలుగునండుఁ దథాస్తుచుఁ బలుకుఁడీరు. 329

కం. రాజద్విపుల జగజ్జన, సజ్జనులుమీకుసత్కృ నిర్మల చరితల్
తాఁజెప్పక వినెమక్కువ, నీఁజూచెదరనుచునమ్మి దుష్టులుఁగారా!

తే-గీ. పార్వతీశ్వరులార మీ పాదభక్తి
మహిఁజతుర్విధ కవితా సమర్థుఁడైన యి
కవితచాతురిబహువిధకావ్యములను,
గానఁజేయుచుంటి నిష్ఠను గనుఁడొకింత. 331

రథబంధసీసము.

శ్రీలోకపతిమాన్య శ్రీపతి సాయకా నిగమాశ్వ భూరథ నగపచాప
పురహారనగనీర భోగిరాట్ప్రగుణ కణసురేంద్రతుష్ట కామదమన
షోడశస్వచ్ఛాంశు శుభ్రదేహ కృష్ణ కంధరాసక్త పోషణలలాట
నేత్రకృష్ణప్రియ నిర్వ్యాజమత్తేభ హరిరాజసనాళ యక్షపాప్త
తే. కస్త్రమ్లొఁబాపి ఘనస్థాన గుటికవిద్య, నాస్థకెచ్చరికగనాప్తతను
రాలయంపుహాయినందుకో బాగైన, యనుపమా కొసంగనాను బొఁడి.

కందగీత గర్భిత చంపకమాల.


చ. శివనగరేశ్వరా మహిత శ్రీనగనాయక మాధవాప్తనా
కవిభునుతాహరా సతత కాంచనభూధర చాపదేవబాం
ధవనిగమాంచితా వరద దాపఁగనేల భవస్థితుండనై
రవజనకాననం గరుణ రక్షణచేయుము కన్యకాపతీ. 333

కం. నగరేశ్వరామహితశ్రీ, నగనాయకపూర్ణనాస్థ నాకవిభునుతా
నిగమాంచితా వరదదా, నగనేలభవద్ధితుండు శ్రీరవజనకా.

తే. మహితశ్రీనగనాయక పూర్ణనాస్థ, సతతకాంచనభూధర చాపదీప్త
వరదదా నగనేల భవద్ధితుండు, గరుణారతుండుచేయుము కవ్యకావ.

ఇది సరస చతుర్విధ కవితా సామ్రాజ్య ధురంధర
నాదెళ్ల పురుషోత్తమకవి సర్వప్రణీతంబగు
ధార్మికోల్లాసిని
సంపూర్ణము.





ఒకవైపు నాలవబారున ‘పురుషోత్తమకవి’ యనియు మరువైపు నాలవబారున ‘రామకృష్ణయగుప్త’ యనియు నడిమిబారున ‘శ్రీకన్యకానగరేశులారా! పిచ్చయంగైకొనుడి’ యనియు ఇందేరుపడి యున్నవి.

మరణశాసనము.



క్రీ॥ 1915 సం॥ డిశంబరు 6 తారీఖుకు సరియగు ఆనంద నామ సం॥ మార్గశిర బ 1 స్థిరవారము నాడు కృష్ణాజిల్లా ... గ్రామ నివాసులు వారియైన తా॥ బందరు మున్సిపాలిటీలో కాపురస్థులు బ్రాహ్మణులు ఆపస్తంబసూత్రులు వ్యవహార వృత్తివంతులు నేటి తమ్మన నరసింహముగారి కుమారుడును సుమారు 26 సంవత్సరముల వయస్సుగల పిచ్చయ్య అనే నేను మంచి తెలివితోను జ్ఞానముతోను వ్రాయించిన వీలు అనే మరణశాసనము.

మా తండ్రిగారగు నేటి తమ్మన నరసింహముగారు వారి పెదదలులతో సుమారు 7 సంవత్సరముల క్రిందట విభాగములు అయి వేరుగా ఉండగా యెవరిభాగమునకు వచ్చిన ఆస్తులకు వారు అవిచ్ఛిన్నముగా సంపూర్ణ హక్కుభుక్తములు కలిగి అనుభవిస్తూ కాలంచేసినారు.

2. మా తండ్రిగారికి నేనున్ను వెంకట సుబ్రహ్మణ్యం అనే పేరుగల మైనరు కుమారుడున్ను ఉన్నాము. సదరు వెంకట సుబ్రహ్మణ్యము నే చిన్నవానిని మా తండ్రిగారు సజీవులయి యుండగానే మా తండ్రిగారికి విభక్త సోదరుడున్ను నాకు పినతండ్రిన్ని అయిన నేటి వీరభద్రయ్యగారికి యథాశాస్త్రీయముగా దత్తత ఇచ్చినందున ఆ కుటుంబమునకు ఆ చిన్నవాడు కర్త అయి యున్నాడు.

3. నాకు జనకతల్లిన్ని నా తండ్రిగారికి ప్రథమ భార్యయున్ను అయిన నేటి నాగరత్నమ్మగారు నా తండ్రిగారు సజీవులయియుండగానే కాలంచేసినందున తిరిగి సత్యప్రసన్న సరేశ్వరాంబ అనే ఆమెను వివాహమాడినారు ఆమెకు పుత్రపుత్రికా సంతాన మేమియు లేదు ఆమె సజీవురాలై యున్నది.

4. నా తండ్రిగారు కాలంచేసే నాటికి నేను మైనారిటీలో ఉండుటవలన నా తండ్రిగారి తాలూకు నాకు హక్కుగల నా తాలూకు ఆస్తిని నా పినతండ్రి అయిన తమ్మన రామకృష్ణయ్యగారు మా నాయనగారు చేసిన గార్డియను ప్రకారము వగైరా దఖలుపడినదాని నిర్వహించుచూ వ్యవ

హరించినారు. అట్టియీవదాస్తిని నాకుమైనారిటీ వదలి నేను మేజరును అయిన వెంటనే సదరు రామకృష్ణయ్యగారి వద్దనుంచి నేను ఒప్పగించుకొని నేను స్వేచ్ఛగా వ్యవహరించుకొంటూ వున్నాను.

5. నా పినతండ్రి అయిన లేటు వీరభద్రుడుగారు నా తమ్ముడయిన వేంకటసుబ్రహ్మణ్యమనే యతనిని దత్తతచేసికొనేసరికి సదరు వీరభద్రుడుగారు చనిపోయినందున ఆయనచేసిన యేర్పాటు ప్రకారము ఆయనదత్తత కుమారుడు మైనరు వెంకటసుబ్రహ్మణ్యము ఆస్తికి ఆచిన్నవానికి జనక తండ్రియయిన నరసింహముగారు గార్డియనుగా వుండి వ్యవహరిస్తూ సదరుమైనరు ఆస్తిని మా తండ్రి లెక్కలలో జమకట్టినందున సదరుసొమ్మును మాతండ్రిగారు చేసిన యేర్పాటు ప్రకారము నా లెక్కలలోనుంచి మినహాయించి నా పినతండ్రి అయిన రామకృష్ణయ్యగారి పరంగా ఇవ్వబడినది. ఆ మైనరు యందు సదరు రామకృష్ణయ్యగారికి వుండే ప్రేమాతిశయముచేత సదరు మైనరు ఆస్తికి రామకృష్ణయ్యగారు గార్డియనుగా వుండి కాపాడుతూవున్నారు. ముందు ఆ చిన్నవానికి మైనారిటీ వదలే వరకు సదరు మైనరు ఆస్తిని సదరు రామకృష్ణయ్యగారే కాపాడుతారు గనుక సదరు మైనరు ఆస్తివిషయములో నేను చేయవలసిన యేర్పాటు ఏమిన్ని లేదు.

6. నా భార్యఅయిన వేంకటసత్యనాగరత్నముయందు నాకుమగ చిన్నవాడు ఇప్పటికి సుమారు 3 నెలల క్రిందట జననమై జననమైనరోజు ననే మృతిపొందినాడు ఆ మరురోజుననే నాభార్య కాలంచేసినది. గనుక ఇప్పటికి నాకు భార్యగాని పుత్రపుత్రికా సంతానముగాని యేమియు లేదు.

7. నాకు దిగువ షెడ్యూలులో వుదహరించిన స్థిరచరరూపకమయిన ఆస్తులు వుండివున్నవి. ఈ ఆస్తులుయావత్తు నా యిష్టానుసారం స్వేచ్ఛగా దానాధమన విక్రయార్హముగా నేను వినియోగపరుచుకో దగిన నాస్వంతఆస్తులు అయివున్నవి. ఈ ఆస్తులయందు ఇతరు లెవరికిని ఏవిధమయిన హక్కుబాధ్యత స్వాతంత్ర్యములు లేశమున్ను లేవు. ఈ ఆస్తి విషయమయి యిదివరకు ఎవరికిని ఏవిధముగాను వుయిలు చేసి యుండ లేదు. నేను లోకులకు తీర్చవలసిన ఋణములు లేవు. మా తండ్రులు

పంపిణీచేసుకొనే సమయములో జాయింటుగానుంచుటకు ఏర్పరచుకొన్న బాపతు రూ. 3212-8-0 డిపాజిటుగా నా లెక్కలో నిల్వవుంచబడియున్నది. సదరు పైకము మా తండ్రుల యొక్క కుటుంబము వారి అందరి యిష్టప్రకారము వినియోగ పడవలసినదయివున్నది. లేక పంపిణీచేసుకునే యెడల యిందులో నా భాగమునకు వంతుకు రాబడే మొత్తము నా యెస్టేటుకే చేరవలసియున్నది.

8. నాకు షుమారు 3 నెలల క్రిందట సంబాజాహ్యము ఏర్పడి సదరు వ్యాధిలో చాలబాధపడుచు నీరసస్థితిలోవుండి యేవేళకు మరణము తటస్థపడునో అనుభీతిలోవున్నాను. అందువల్ల నాకువున్న నా తాలూకు యావదాస్తి విషయమయినా అనంతరమందు జరుగవలసిన యేర్పాట్లను గురించి నేను మంచిచెడ్డలు స్వయముగా తెలుసుకొనగలిగిన జ్ఞానముతోను తెలివితేటలతోను స్వస్థతతోను వుండగానే తగిన యేర్పాట్లు చేయడము యుక్తమని యెంచి యీ క్రిందిగున వ్రాయించిన యేర్పాట్లు చేయడమైనది.

9. నాకువుండియున్న స్థిరచరాస్తుల వివరము.

రూ. 4369-13-0 (1) బందరు గొడుగుపేటలో వున్నటు వంటిన్ని లేటు గురుచేటి వేంకటరత్నముగారి తాలూకు నేను కోర్టువేలములో కొనిపించి నటువంటిన్ని మ్యూనిసిపల్ నెం   రు పెంకుటి భవంతిన్ని ఈ యిల్లు మరమ్మతు నిమిత్తం తెప్పించిన సిమెంటు పీపాలు 10 సహా.

1650-3-0 (2) బందరు రాబర్ట్సన్ పేటలో వున్నటువంటిన్ని దారా వీరభద్రుడుగారి వద్దను నేను కొన్నటువంటిన్ని పెంకుటికొట్టు.

500-0-0 (3) బెజవాడ త్రిపురసుందరీకాటన్ ప్రెస్ అండుకోలో వుండే షేర్లు 2.

200-0-0 (4) [illegible] కృష్ణా [illegible] కాటన్ మిల్సులోని నా షేర్లు 2.

6720-0-0

రూ 50000-0-0 (5) నా తాలూకు చిత్తు అవర్జాలనుబట్టి నాకు రావలసిన బాకీలుగాని నిల్వపైకముగాని షుమారు యాభై వేల రూపాయలు.

ఈ ఆస్తి నాకు కలిగివున్నది. 7 వ పేరాలో కనపరచిన డిపాజిట్లు పైకం కూడ సదరు మొత్తములోనే చేరియున్నది.

10. ఈ ఆస్తియావత్తు నాస్వాధీనాను భవములోనేవున్నది. ఈఆస్తిని కాపాడి వృద్ధిచేయుటకుగాని నేను దిగువ వ్రాయించిన యేర్పాట్ల ప్రకారం వినియోగ పరచుటకుగాని నాకు ముఖ్యబంధువులయిన,

1. నా పినతండ్రి తమ్మన రామకృష్ణయ్యగారు
2. డిటో తమ్మన గోపాలంగారు
3. డిటో తమ్మన లక్ష్మీకాంతయ్యగారు
4. డిటో తమ్మన సుబ్బారావుగారు
5. — పులివర్తి వెంకటపరిబేశయ్యగారు

వీరు అయిదుగురిని ఎగ్జిక్యూటర్లనుగా సర్వస్వతంత్రమయినది. గనుక నా తదనంతరం వెంటనే యీ యావదాస్తులను సదరు ఎగ్జిక్యూటర్లు వశపర్చుకొని యీదిగువ వుదహరించిన యేర్పాట్లప్రకారం నెరవేర్చవలసినది. యీ ఆస్తులు సదరు ఎగ్జిక్యూటర్లలో మొదటి వారయిన తమ్మన రామకృష్ణయ్యగారి వశమందు ఇదివరకే వుండివున్నది. ముందున్నవారి వశముండే వుంచుకొని నేనుచేసిన యేర్పాట్లప్రకారము అమలుజరుపవలసివచ్చినప్పుడు మిగతా నలుగురితో సంప్రతించి మెజార్టీవారి అభిప్రాయము ననుసరించి అమలు నెరవేర్చవలసినది. అట్లా నెరవేర్చే విషయములో ఏవిధమయిన ఆక్షేపణలు వుండనేరవు.

11. ఇతర గ్రామాదులలో జరుగవలసిన పనుల విషయములో నేమి బందరులో జరుగవలసిన పనులవిషయములో నేమి యెవరికి వీలయినపనులువారు రామకృష్ణయ్య గోపాలంగార్ల యిష్టంమీద జరిగించవలసినది.

12. ఈ యేర్పాటులను నెరవేర్చడమువిషయములలో అయిదుగురు ఎగ్జిక్యూటర్లు ఏకకాలమందు సమకూడనియెడల ముగ్గురికి తక్కువ లేకుండ ఏకీభవించి పనులు నెరవేర్చవచ్చును. ఇందులో ఏ యెగ్జిక్యూటరయినా ఖాళీ అయినయెడల మిగతావారికి అనుకూలమనితోచే మరివకరిని అప్పాయింటుమెంటు చేసుకోవచ్చును. ఏయెగ్జికూటరయినా అక్రమంజరిగించినట్లు మిగతా నలుగురికి తోచినయెడలగాని యెగ్జిక్యూటరుగా వుండుటకు

మధ్యకాలములో యెవరికయినా యిష్టము లేకపోయిన యెడలగాని అట్టి ఎగ్జిక్యూటరును తగ్గించి మిగతా వారి యిష్టప్రకారము మరివకరిని నియామించవచ్చును.

13. ఈ యెగ్జిక్యూటర్లు ఈవుయిల్లో వ్రాసినపనులు నెరవేర్చే విషయములో దావాలుచేయుటకు బాకీలువసూలుచేయుటకుగాని పవరాఫ్ అటార్నీలిచ్చుటకుగాని, దస్తావేజులు వ్రాయుటకుగాని, వ్రాయించుకొనుటకుగాని రిజష్టర్లు చేయుటకుగాని యిందులో వ్రాసినవిగాక యింకా యేమయినా మిగిలేయెడల ఖర్చుపెట్టుటకుగాని, బాకీలు ఫైసలు చేసుకొనే విషయములో తీసివేయవలసి వచ్చునప్పుడుగాని సర్వ స్వాతంత్ర్యము లున్ను సదరు ఎగ్జిక్యూటర్లకు గలిగియుండవలసినది. బాకీలువసూలుచేసే విషయములోనున్ను దావాలు వారంటు అమల్లు జరిగించవలసి వచ్చినప్పుడున్ను అధికారముముఖ్యముగా రామకృష్ణయ్య గోపాలంగార్లయందుగాని వారువుభయులలో ప్రత్యేకం యెవరియందైనాగాని వుంచవలసినది. నాఅనంతరమందు జరిగించే యావత్తుకమాయిషురు క్రమమయిన లెక్క- వుంచవలసినది. చరాస్తులు విక్రయించడం విషయంలో యెగ్జిక్యూటర్లకు అధికారముకలిగి యుండవలసినది.

14. నా తాల్లూకా- ఆస్తివిషయమై చేసిన యేర్పాట్లప్రకారముజరిగించుటకు ధర్మకార్యములు నెరవేర్చేవిషయములలో అప్పటిస్థితులను బట్టి యీవుయిల్లోవ్రాసిన సంగతులను మార్పులు చేయవలసి వచ్చేయెడల యెక్సిక్యూటర్లు అయిదుగురు ఆలోచించి అయిదుగురికి మార్చవలసివుంటుందని యేకాభిప్రాయం కలిగే యెడల వారి యిష్టప్రకారము జరిగించవచ్చును. నేనువ్రాసినదానికంటె హెచ్చుఖర్చు పెట్టుటకుగాని, తక్కువ ఖర్చుపెట్టుటకు గాని అట్టి స్వతంత్రం యెక్సిక్యూటర్లలో మెజారిటీ వారికి అధికారముకలిగి వుండవలసినది. నాతాలూకు ఆస్తివిషయమయి చేసిన యేర్పాట్ల వివరము.

(1) రు 600-0-0 వకటో అయిటం గొడుగు పేటలోని యిల్లు సత్రంకింద వుపయోగపర్చుటకు నిర్ణయించినాను గనుక అందు

లో ఉన్న సిమెంటు బిల్డింగులుగాక యింకా ఆరువందల రూపాయలు ఖర్చుపెట్టి అవసరమైన మరమ్మతులు చేయించవలసినది.

(2) 5001 _ 0 _ 0 సదరు సత్రముకు ప్రతినిత్యము ముగ్గురు బ్రాహ్మణులకు భోజనము పెట్టించుటకుగాను ఫండునిమిత్తము అయిదు వేల వకటి రూపాయ వుంచవలసినది. ఈ సొమ్ముమీద వచ్చేవడ్డీ పుచ్చుకుంటూ ఆ ఆదాయంవల్ల సత్రం ఖర్చుజరపవలసినది.

(3) రెండవ అయిటం రాబర్టుసన్ పేటలోని కొట్టు గోసంరక్షణ నిమిత్తం వుపయోగపరచుటకు నిర్ణయించినాను గనుక ఆకొట్టువల్ల వచ్చే ఆదాయంలో పన్నులు మరమ్మతులు వగైరాలుపోగా మిగిలిన సొమ్ములో గోవులకు మేతవేయించుటకు ఖర్చుపెట్టవలసినది.

(4) 10002 _ 0 _ 0 మద్దిపట్ల గ్రామములో చెగ్వవల్లను నాపేరుమీద శివాలయము కట్టించుటకు 5001 _ 0 _ 0 కట్టుబడికి ప్రతిష్టవగయిరాలకు ఖర్చుపెట్టవలసినది. అయిదువేల వకటి రూపాయలు. 5001 _ 0 _ 0 ఈశివాలయంకు ప్రతినిత్యం నిత్యనైవేద్యదీపారాధనలకు ఉత్సవములకు ఫండుని॥ యేర్పరచినది అయిదువేల వకటిరూపాయమీద వచ్చేవడ్డీ ఖర్చుపెట్టుటకు వుంచవలసినది.

(5) 5001 _ 0 _ 0 కంచాకోడూరుగ్రామంలో వున్న విష్ణ్వాలయం మరమ్మతు ప్రతిష్ట వగయిరాలకు ఖర్చుపెట్టుటకు ఏర్పరచినది అయిదువేల వకటిరూపాయ.

(6) 2002 _ 0 _ 0 మద్దిపట్లగ్రామంలో శివాలయ సమీపములో బాటసారులు నివసించుటకు వుపయోగ పడుటకున్ను నాపేరు మీద యిస్కూలు స్థాపించుటకున్ను 1001 _ 0 _ 0 కట్టడము నిమిత్తము ఖర్చు పెట్టవలసినది. 1001 _ 0 _ 0 ఇందుకు ఫండు నిమిత్తం యేర్పరచినది. వెరసి రెండువేల రెండురూపాయలు.

(7) 1001 _ 0 _ 0 మద్దిపట్లగ్రామములో మాంతాలగాంకుధర్మచెరువుకు మెట్లుకట్టించుటకు ఖర్చుపెట్టవలసినది పదివందలవకటిరూపాయ.

(8) 101 _ 0 _ 0 బందరు సర్కిల్పేటలో శ్రీవేణుగోపాలస్వామివారి ఆలయంలో దీపారాధన మామూలుతాలూకు శాశ్వతముగా

ఇవ్వగలందులకు ఫండు నిమిత్తం యేర్పరచినది. మూటవరకు—రూపాయలు, ఈ అసలు నుంచి ఇంగ్లీషైన ప్రభుత్వపత్రంగానైన వ్రాసిన డిపారాఫసరు ఖర్చుపెట్టుతూ వుండవలసినది.

(9) 216 _ 0 _ 0 పసుపుముక్కల అగ్రహారము కాపురస్థులు మా అయ్యవార్లంగారికి బంగారపు లింగకాయ చేయించి యిచ్చుటకున్ను దంపతులకు పట్టుపీతాంబరముల నిమిత్తమున్ను 100 0 0 నూరు రూపాయలు. 116 _ 0 _ 0 వారికి బహుమతిగా ఇయ్యవలసినది. వెరశి రెండువందల పదహారు రూపాయలు.

(10) 501 _ 0 _ 0 మా పురోహితులు కాశిభట్ల సుబ్బయ్యగారికి పుత్రపౌత్రపారంపర్యం దానాదమన విక్రయార్హత లేకుండా ఆదాయం అనుభవించుటకొరకు భూమికొని యిచ్చుటకు ఖర్చుపెట్టునిమిత్తం అయిదువందల వక్క రూపాయలు.

(11) 2000 _ 0 _ 0 నామారుటితల్లి సత్యప్రసన్ననాగేశ్వరాంబగారికి స్వతంత్రాధికారముతో యివ్వవలసినది రెండువేలరూపాయిలు.

(12) 5000 _ 0 _ 0 ఆమె మనోవర్తినిమిత్తం నెల 1కి రు 25. చొప్పున యివ్వగలందులకు ఫండునిమిత్తము ఆమె యావజ్జీవ పర్యంతరం యివ్వగలందులకు ఫండుగావుండవలసినది ఐదువేలరూపాయిలు.

(13) 500 _ 0 _ 0 లేటు నాపెత్తండ్రి పిచ్చయ్యగారి భార్యనాగరత్నమ్మ గారికి అయిదువందలరూపాయలు.

(14) 1000 _ 0 _ 0 నాపెత్తండ్రి వెంకటచలం గారి భార్యా పిల్లలకు చెంద గలందులకు వెంకటచలం గారి పరంగా యివ్వవలసినది వెయ్యిరూపాయిలు.

(15) 1000 _ 0 _ 0 నాపినతండ్రి గోపాలంగారి భార్యా పిల్లలకు చెంద గలందులకు ఆయన పరంగాయివ్వవలసినది వెయ్యిరూపాయిలు.

(16) 2000 _ 0 _ 0 నాజనక సోదరుడు వెంకటసుబ్రహ్మణ్యం పైనరు కుటుంబమునకు:— 1500 _ 0 _ 0 వెంకట సుబ్రహ్మణ్యంకు 300 _ 0 _ 0 యీయనతల్లి లక్ష్మీనరసమ్మగారికి

200 - 0 - 0 యీమె అక్క మా జేటి చంద్రయ్యగారి భార్యకు వెరసి రెండువేలరూపాయిలు.

(17) 1000 - 0 - 0 నాపినతండ్రి తమ్మన రామకృష్ణయ్యగారి కుటుంబమునకు ఆయనపరంగా యివ్వవలసినది వెయ్యిరూపాయిలు.

(18) 500 - 0 - 0 మానాయనమ్మ భద్రమ్మగారికి యావజ్జీవ పర్యంతరం నెల 1కి నూటికి రు 0-8-0 చొప్పున వడ్డీ యిచ్చుటకు ఫండు నిమిత్తం అయిదువందలరూపాయలు.

(19) 1000 - 0 - 0 మాఅమ్మమ్మ వుడత్తు కన్నయ్యగారి భార్య మీనమ్మగారికి వెయ్యిరూపాయిలు.

(20) 100 - 0 - 0 యెండూరి చలమయ్యగారికి నూరురూపాయిలు.

(21) 500 - 0 - 0 మద్దిపట్ల కాపురస్థులు తమ్మన లక్ష్మీకాంతయ్యగారి కుమారుని వివాహం నిమిత్తంవారికి యివ్వవలసినది 400 - 0 - 0 నాలుగు వందలరూపాయలు వారి తమ్ముడు లేటుతమ్మన శ్రీరాములుగారి భార్య వెంకటరత్తమ్మ గారికి 100 - 0 - 0 నూరు రూపాయిలు. వెరసి అయిదువందల రూపాయిలు.

(22) 800 - 0 - 0 తమ్మన వీరేశలింగంగారి కొమారుడు సుబ్బారావుగారి కుటుంబమునకు 500 - 0 - 0 సుబ్బారావుగారి కుమార్తె వివాహమునకు ఆయన పరంగా ఇవ్వవలసినది అయిదు వందల రూపాయిలు. 200 - 0 - 0 యీయన తమ్ముడుతమ్మనచినలక్ష్మీకాంతంగారికి రెండువందలు 100 - 0 - 0 యీయన తల్లి దుర్గాంబగారికి నూరురూపాయిలు. వెరశి యెనిమిదివందల రూపాయిలు.

(23) 200 - 0 - 0 ఆత్మూరి నాగయ్యగారి భార్య వెంకటరత్తమ్మగారికి రెండు వందలరూపాయిలు.

(24) 100 - 0 - 0 వరదా బ్రహ్మానందంగారి భార్యా బాపనమ్మగారికి నూరురూపాయిలు.

(25) 200 - 0 - 0 ఘంటసాల పెదవీరభద్రుడుగారి కొమారుడు నారాయణమూర్తిగారికి రెండువందలు.

(26) 100 - 0 - 0 తమ్మన రంగయ్యగారి భార్య రంగనాయకమ్మగారికి నూరురూపాయలు.

(27) 200 - 0 - 0 ఘంటసాల చిన వీరభద్రుడు గారి కుటుంబమునకు గాను వారి పరంగాయివ్వవలసినది రెండువందల రూపాయిలు.

(28) 100 - 0 - 0 కొత్త పున్నయ్యగారి భార్య మాణిక్యమ్మ గారికి నూరురూపాయిలు.

(29) 100 - 0 - 0 మాటూరి ఆదెమ్మగారికి నూరురూపాయిలు.

(30) 50 - 0 - 0 ఘంటసాల భద్రయ్యగారికి యాభైరూపాయిలు.

(31) 300 - 0 - 0 నాతాలూకు లెక్కపని చూస్తూవున్న చందలూరి వెంకటసుబ్బారావుగారికి మూడువందలరూపాయిలు.

(32) 100 - 0 - 0 పొట్లూరి వెంకటరామానుజయ్య గారికి నూరురూపాయిలు.

(33) 100 - 0 - 0 తోట వీరయ్య వివాహము నిమిత్తం నూరురూపాయిలు.

(34) 50 - 0 - 0 మాటూరి శ్రీరాములు గారికి యాభైరూపాయలు.

(35) 75 - 0 - 0 తాతా కనకయ్యగారికి డెబ్బదిఅయిదురూపాయలు.

(36) 75 - 0 - 0 అల్లూరి వెంకటరత్నముగారికి డెబ్బది అయిదు రూపాయిలు.

(37) 100 - 0 - 0 యిమ్మడి వెంకట సూర్యనారాయణ గారి తల్లికి నూరురూపాయిలు.

(38) 75 - 0 - 0 పేరూరు సుబ్బయ్యగారికి డెబ్బదిఅయిదురూపాయలు

(39) 200 - 0 - 0 పులివర్తి పుల్లయ్యగారి వివాహం నిమిత్తం రెండువందల రూపాయిలు.

(40) 1000 - 0 - 0 నావుత్తరక్రియలకు వెయ్యి రూపాయలు ఖర్చుపెట్టవలసినది.

(41) 500 - 0 - 0 నాకు ప్రతిసంవత్సరం జరగవలసిన ఆబ్దీకమునకు ఆదా వుపయోగపరుచుటకు ఫండునిమిత్తం అయిదువందల రూపాయిలు.

(42) 50 - 0 - 0 సంగేగడ్డ వెంకటస్వామిగాడికి యాభైరూపాయిలు.
(43) 50 - 0 - 0 రాచాకలి సుబ్బిగాడికి యాభైరూపాయిలు.
(44) 1000 - 0 - 0 పులివర్తి వెంకటపరదేశయ్యగారిభార్య సుబ్బమ్మగారికి వెయ్యిరూపాయిలు.

44550 - 0 - 0 వెరశి.

యిందులో 2, 4, 6, 8, 12, 18, 41 అయిటముల సొమ్ము స్థిరముగాయుండవలసినది. గనుక అవి తమ్మన రామకృష్ణయ్యగారివద్దను నె 1 కి నూటికి రూ 0 - 8 - 0 చొప్పున సాలుసరి కాంపౌండు వడ్డీకివుంచి ఆవడ్డీ పుచ్చుకొని పైన వ్రాశినప్రకారం జరిగించవలసినది. యెక్సిక్యూటర్లకు అనుకూలమయిన భూవసతులు కుదిరినప్పుడు అసలుసొమ్ము ఆయనవద్ద పుచ్చుకొని భూములుకొని అందుపైన వచ్చే ఆదాయమైన వ్రాశిన ప్రకారం ఖర్చుపెట్టవలసినది. సదరు పైకం తమ్మన రామకృష్ణయ్యగారు తనవద్ద వుంచుకోననే యెడలగాని అక్కడతీసికొని యితరత్రాయివ్వడం యుక్తమని యెక్సిక్యూటర్ల మెజార్టీవారికి తోచినప్పుడుగాని ఆపైకముఅక్కడ నుంచి తొలగించి యెక్సిక్యూటర్లకు అనుకూలమయినచోట బదుళ్లు యివ్వవచ్చును.

15. మా మాతుమతల్లి తమ్మన సత్యప్రసన్న నరేశ్వరాంబ గారికిన్ని తమ్మన భద్రమ్మగారికిన్ని మనోవర్తి నిమిత్తం యేర్పరచిన ఫండుయొక్కం వారి అనంతరం సత్రమునకున్ను, శివాలయమునకున్ను ఆపయికంమీద వచ్చేఆదాయం వుపయోగపర్చవలసినది.

16. సత్రముకున్ను, శివాలయముకున్ను, విద్యాలయం వగైరాలకున్ను కావలసినపనులుమూడుసంవత్సరములలోపూర్తిచాయవలసినది.

17. నాభార్యాతాలూకు సుమారుమూడువేలరూపాయలుకిమ్మతుగల వెండిబంగారపువస్తువులు నాభార్యాతల్లి అయిన పులివర్తివెంకటపరదేశయ్యగారి భార్య వెంకటసుబ్బమ్మగారివద్దను వున్నవి. అందులో బంగారపు గాజులు నాలుగున్నూ, పుదుచ్చేరీ గుల్లగొలుసులున్నూ, నామరదలు తమ్మనపార్వతమ్మకున్ను కంటెమూ మేనత్త సదరు సుబ్బమ్మగారికిన్ని

కతివ్యాన్మవస్తువులు ఆమెకొామార్తెల వివాహాంనిమిత్తం చెందగలందులకున్ను యేర్పర్చడమయినది. నాతాలూకు వస్తువులలో పదకంనాజనక సోదరుడు వెంకట సుబ్రహ్మణ్యమునకున్ను చెందవలశ్నది.

18. గృహోపకరణములు వగైరాసామానులు నాసనతి తల్లిగారికి కావలసినవిమాత్రం వారికి యిచ్చి మిగతాగృహోప కరణములు యినపపెట్టె వగయిరాలు నాయెస్టేటు క్రిందనే చేర్చవలసినది సదరు వుయిలులో పైన 9 పేరాలో కనపర్చిన 3,4 అయిటములు పేగ్లు యెస్టేటుకే చెందవలశినది.

19. సదరు యస్టేటు, యావత్తున్ను, యెక్సికుట్యాటర్లలో మొదటివారయ్ను రామకృష్ణయ్యగారి స్వాధీనమందుంచుటకు పైన వ్రాయబడి యున్నది. అయితే యేహేతువచేతనయినా యెక్సికూటర్లకు భిన్నాభిప్రాయములు కలిగేయెడల మెజార్టీ వారియిష్టప్రకారం జరిగించవలసినది.

20. నాయస్టేటుకు రావలశ్ని పయికరి వెంటనే వసూలుచేయిస్తూ పారుబాకీలుపోను వసూలు అయిన మొత్తంలో ధర్మకార్యములునిమిత్తం వ్రాశ్ని సొమ్ము ముందుతీసి మిగిలిన సొమ్ములో లెగిసీలకు పైన యేర్పరచిన మొత్తములు వడ్డీలేకుండా యెవరివి వారికిగాని వారి వారసులకు గాని సంవత్సరమునాటికి యివ్వవలసినది. లెగిసీలకు యివ్వవలసిన మొత్తములకు తక్కువ సొమ్మువుండే యడల ఆసొమ్మునుబట్టి దామాషా ప్రకారము యివ్వవలశినది. యిందులో ముందుయివ్వడం ముఖ్యమని యెక్సికూటర్లకు తోచేయడల వారి యిష్టప్రకారం జరిగించ వచ్చును. యిది నామనస్ఫూర్తిగా మంచితెలివితోను జ్ఞానముతోను వ్యక్తతోను వ్రాయించ్ని వుయిలు అనే మరణశాసనము. తమ్మనపిచ్చయ్య

యిందుక్ సాక్షులు. ఘంటసాల చ్నివీరభద్రుడువ్రాలు.

షేఖ్ ఇమామ్

తాతా కనకయ్య వ్రాలు.

తమ్మన గోపాలం వ్రాలు.

తమ్మన పిచ్చయ్య బ్రదర్ రామకృష్ణయ్య వ్రాలు.

దీ. సీతారామాచార్యులు వ్రాలు.

వుడత్తు సుబ్రహ్మణ్యంగారి చెర్వువద్ద దొరస్లో వేంకటరత్నంగారు వగయిరాలు కట్టించే శివాలయముకు ప్రతిష్ఠకు నాతాలూకు వస్తువులు వగయిరా చరాస్తి అమ్మకంలోనుంచి రు॥ 200-0-0 రెండువందల రూపాయిలు ప్రతిష్టకాలమందు యివ్వవలశినది.

Thammana Pitchayya

యిందుకు సాక్షులు. తమ్మన రామకృష్ణయ్య వ్రాలు.

తమ్మన సుబ్బారావు వ్రాలు.


దస్తూరీ పొట్లూరి వెంకట రామానుజయ్య.

(True Copy,)



డి 8 మార్చి 15 నాడు సీలుచేసిన కవ్వరు రిజిస్ట్రారువద్దనుంచబడినది.

ఈ విల్లు డి 21 జులై 1915 సం. తేదిని తమ్మన రామకృష్ణయ్య గారి యెదుట రిజిస్ట్రారుగారు విప్పి దీనిని రిజిష్ట్రి చేసినారు. ఇది మూడవ పుస్తకమునందు ఇరువదినాలుగవ దస్తావేజుగా వ్రాయంబడి యున్నది. కృష్ణాడిస్ట్రిక్టు రిజిస్ట్రారువారి యధికారమున *A. Kantayya.* గారిచే రిజిస్ట్రిచేయబడినది.



అనుబంధము.



విల్లోనున్న పనులన్నియుం బూర్తికాకున్నను బహుకష్టసాధ్యములును జీదరఁబుట్టించునవియుఁ గల్లోలములు గలిగించునవియు నగు సట్టికార్యములన్నియు నెరవేర్పఁబడినవి. చిల్లరబాకీలున్నీ వసూలయినవి. ఇంక రెండు పెద్దబాకీలు మాత్రము రావలసియున్నవి. శివవిష్ణ్వాలయములుం దటాక సోపానములును బాలశాలా భవనమును మాత్రము అట్టెయున్నవి. వీనికివలసిన సొమ్ము సిద్ధముగనెయున్నది. కంట్రాక్టిచ్చిపను గానే కలవుగదా. పనులందుఁ జిక్కులేమియు నుండనివి. తగిన ముహూర్తము చిక్కఁగానె యారంభింపఁబడి వడిగాఁ బూరింపఁబడును. ఇంతలో నీగ్రంథము తయ్యారయినది. ఇది పిచ్చయ్య చరిత్రము నాతని గుణాద్యభివర్ణనముఁగాని ఎగ్జిక్యూటర్సుయొక్క పనులరిపోర్టుకాదు గనుక ఇదిరచింపఁబడిన వెంటనె ప్రకటింపఁబడుటయె మిగులయుక్తమని తోఁచి నందున నిట్లు ప్రచురింపఁబడినది. పిచ్చయ్యయిపుడుండి మతిమాలికివేలు పనులు చేయునేమొయని కొనవలసినదుండదుగదా. ఎట్లయినను విల్ప్రకారము పనులు జరిగియేతీరును. అనిర్వాహకత్వము భగవదనుగ్రహమున మాకెదక్కు నెడల అల్లమట్టిపట్లదేవుని పేరిమీఁద మతెచిన్న గ్రంథమయిన నేర్పఱిపించి యాస్వామియునీ పిచ్చయ్య నేలునటుల తిరిగి ప్రార్థింపరాదా? ఇప్పటికే బందరుపురమందలి కార్యములన్నియుఁ బూర్తినైనందులకు నీసంతోషము నందియున్న పట్టణ నీపురమున వేంచేసియున్నట్టియుఁ బిచ్చయ్యకును దద్వంశజులకును దత్సకలాప్తబంధుసంతతికి నభీష్టవరప్రదాయక దేవతలగు శ్రీకన్యకాపరమేశ్వరీ నగరేశ్వరులకిదియిట్లిప్పటికి శ్రుతపఱచుటయు న్వారిందగు తెఱఁగున ప్రార్థించుటయు ధర్మమేకదా. పైగనిది సార్థకనామమై తద్దేవతల వరప్రసాదమునఁదగు ధార్మికుల కుల్లాసినియు నగుచుండును.

శుద్ధపత్రిక.

పేజి.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
1	18	దేను	దేసు
,,	25	విను	విని
4	5	తే-గీ	ఆ-వె
14	21	తే-గీ	ఆ-వె
16	8	రాఁబ	రాబ
17	11	ములఁ	ముల
21	7	వృద్థి	వృద్ధి
24	14	తడ్రి	తండ్రి
25	21	వల్లి	ఎల్లి
27	6	దియె	దనె
29	19	యన	యమున
,,	27	దేవేసు	తద్దేవు
,,	28	లవ్యా	లివ్యా
30	24	వ్యాజ్య	వ్యాజ్యే
32	21	ముల	ములు
34	22	జీన	జీవ
42	19	టంబు	టబు
,,	25	తే-గీ	ఆ-వె
43	8	లతి	ళితి
49	23	బాటు	పాటు

కృష్ణాజిల్లా మచిలీపట్టణమునందు

నాదెళ్ల పురుషోత్తమ కవిగారి యొద్దను

వెలకుదొరకు పుస్తకములు.

రు 2 - 0 - 0 వేమనసూక్తిరత్నాకరము.

ఇన్ని వేమనపద్యాలు లోకములో మరెక్కడను దొరకవు. ఇందు 4035 పద్యములున్నవి. అన్నియు సలక్షణముగా దిద్దుబాటు పొందియున్నవి పైగా వేమన్నగారి చిత్రచరిత్రము తేటతెలుగున వ్రాయఁబడి అందు బొమ్మలపటాలుకూడఁ జేర్పఁబడి ఈపుస్తకము మొదట కూర్పఁబడియున్నది. కుప్పలుగా తప్పులుండిన 3 వేల పద్యాలబుక్కు మాత్రమే రు 2 వెలగదా. ఇంతటి అనుకూలగ్రంథము ఇంతచవకగా దొరకుట ఎంతో లాభముకాదా?

రు 2 - 0 - 0 పురుషోత్తమకవీయము.

ఇదియొక క్రొత్తమాదిరి నిఘంటువు. ఇందు 3 అంతర్భాగములున్నవి.

(1) ఒక వికృతిపదమును దాని రూపాంతరములన్నియునుండి అంతట దాని ప్రకృతిరూపపదముండి పిమ్మట అర్థముండును. ఇది ప్రకృతిరూపప్రకాశిక.

(2) ఒక ప్రకృతిపదమును దాని రూపాంతరములన్నియునుండి అంతట దాని వికృతిరూపపదముండి పిమ్మట అర్థముండును. ఇది వికృతిరూపచంద్రిక.

(3) అట్లు ప్రకృతి వికృతి రూపములు లేకుండెడి తత్సమదేశ్యపదములన్నియుఁ గ్రమముగానుండి వాని రూపాంతరములుండి అర్థముండును. ఇది అన్యరూపదీపిక.

ఇందు మొదటిభాగపు బనిని మాత్రము వైకృతదీపికయను పేరితో పూర్వము శబ్దరత్నాకరగ్రంథకర్తయగు బ. సీతారామాచార్యులవారు ప్రకటించిరిగాని అందువారు సుమారు 2 వేల పదములుమాత్రమే వ్రాసిరి. ఇప్పుడీయొక్క భాగమే సుమారు 5 వేలపదాలు చేర్చబడినవి. మాతృభాషను అభివృద్ధిచేసి కొనఁగోరువారందఱియింటను తప్పకయీప్రతియుంచుకొనియుండఁదగ్గది.

రు 1 - 8 - 0 అద్భుతోత్తరరామాయణము.

సీతారాముల పూర్వజన్మవృత్తములు, నారదుఁడు వారికిచ్చిన శాపవివరములును, రామాయణకథ, దశముఖ సంహారానంతరమున సహస్రముఖ రావణుఁడున్నట్లు రాముఁడు తెలిసికొని వానిపైదండెత్తి వాఁడుతప్ప మిగిలిన అందఱిని సంహరించియు, రాముఁడువాని చేత వేటుపడి మూర్ఛిల్లఁగా సీత ఆరావణుని జంపుట, రాముని బ్రహ్మబ్రతికింపఁగా శివ

సీతను స్తుతించుట. అనువింతకథగల 7 ఆశ్వాసముల ప్రబంధము. చతుర్విధకవితాచాతుర్యము కలది. గద్యకవిత్వమున లోకములో సాటియే లేనిది. బహుపండితులు దీని నాదరించినది దీని మొదట ముద్రింపఁబడియున్నది. దీని 3 వాశ్వాసము B. A. కు టెక్స్టయ్యెను.

రు 1 - 0 - 0 గురుభక్తి ప్రభావము.

దీపకుఁడను చిన్నవాఁడు మాతాపితృ గురుభక్తిచేతనే తరించి సిద్ధుఁడయినకథ. మనుష్యున కవసరమైన ధర్మములన్నియుఁ జక్కఁగాఁ గలవు. విశ్వేశ్వర బిందుమాధవులతో దీపకుఁడు ముచ్చటించినదెంతయో ముచ్చటగా నుండును. 6 ఆశ్వాసముల నిర్వచన ప్రబంధము. కవితా చమత్కారము గలదు. కథ సులభశైలి. బాలురకును అర్థమగును.

రు 0 - 12 - 0 కృష్ణానదీ మాహాత్మ్యము.

నాల్గాశ్వాసముల నిర్వచనప్రబంధము పూర్వార్ధమున కృష్ణవేణ్యాఖ్యను దత్తీరస్థక్షేత్రమహిమాదులుండును గాని ఉత్తరార్ధమునఁదత్సంబంధములైనవే 4 కథలు విపులముగాను ముద్దుగాను వ్రాయఁబడినందున ఖుల్లాసాగా జదివికొందగిన గ్రంథమయినది. గద్యకవిత్వమునం దద్భుతోత్తర రామాయణమునకు సాటిగాఁదగినది. కృష్ణ సర్వోత్కృష్టనదుగుఁగాన నిగపావనమైనది.

రు 0 - 12 - 0 కురంగేశ్వర చరిత్రము.

మాయలేడియైన మారీచుని శ్రీరాముడు సంహారించి తద్దోషపరిహారమున్నకై కురంగేశ్వర ప్రతిష్ఠచేసెను. అట్టికోరంగి క్షేత్రమున జరిగిన యొకచక్కని కథయుంగలదు. కవిత్వము చాలముద్దుగానుండును.

రు 0 - 12 - 0 చంద్రహాస నాటకము.

దిక్కులేక నిరుపేదయై యుండియు దండివాఁడొకఁడు తన్ను జంపింపగాచి యున్ననుఆబారినిబడక దైవయోగమున వర్ధిల్లి చక్రవర్తియైన చంద్రహాసునికథ చాల మంచిదని భాషాంతరకరణముకూడ నైనది. బహు నీతిబోధకము ఆమూలాగ్రముగఁగథయంతయుంగద్దు పదియంకములున్నను నాటకము చిన్నది. ఇంకెంతచిన్నదిగనైనఁ జేసికొను వీలునున్నది. పద్యములు చాల సులభముగా నుండును.

రు 0 - 12 - 0 ద్రౌపదీ వస్త్రాపహరణము.

ఇది ప్రసిద్ధమయిన భారతకథా నాటకము. పద్యములేకాక కీర్తనలు సహా కలవు. చాల మనోహారముగనుండును రసవంతము.

రు 0 - 12 - 0 హిందూస్థానీ రామదాసచరిత్రము. (అపూర్వము)

(కడువింతగనుండు హిందూస్థానీ నాటకము) తెలుగులిపితోనుండి భాషరాని

వారను ధారాళముగాఁ జదువఁదగినట్టిగుణములు గలిగియున్నది. సంస్కృతపదము లెచ్చుగ నుండుటచేఁజక్కఁగా నర్థమగును. భాష నేర్చుకొనఁగోరువారికి సులభముగ నలవడును. వృత్తములు పైదులుటపాలును మనోరంజకములు. వచనమయినను తమాషానియమములుండ బట్టి యుల్లాసప్రదమగును. పూర్వమిది నాటకులు ప్రదర్శించినపుడు పందలకొలఁదిగ ధనమువచ్చెడిది. దీనిరసము అనుభవించినకొలఁదిని అభిరుచినిగలిగించుచుండును.

రు 0 - 8 - 0 ధార్మికోల్లాసిని.

60 వేల రూ. ఆస్తిని బహువిధధర్మములకు వినియోగపఱుపఁజెప్పిన తమ్మన పిచ్చయ్య అను ధార్మికుని మరణశాసనమును పద్యకావ్యముగ అతనిసచ్చరిత్రమునుగలది. చరిత్రలో దేశగ్రామపుర వర్ణనలు కడురమ్యములు. సమయోచిత ధర్మబోధనాలకొనియాడఁదగినది. తేలికశైలికలది. రెండుజాతకముల ఫలాలు తద్జ్ఞులకు బహుగుహ్యములు.

రు 0 - 8 - 0 అష్టావక్రగీతలు.

అష్టావక్రమహాముని జనకులవారి కుపదేశించిన కథాక్రమము ముందుండి పిమ్మట శ్లోకము గీతపద్యమువంతున గీతలగ్రంథమాయుసుండును.

రు 0 - 8 - 0 యాదవాద్రిస్థలోపాఖ్యానము.

శ్రీరామానుజులవారు ఢిల్లీమీఁదికి దండెత్తిపోయి మేలుకోట నాయునిదో ప్పగు అపుడు బీబీనాంచారమ్మ సెంబ్లియైనకథ. తేలికశైలి.

రు 0 - 8 - 0 ప్రసంగవచన హరిశ్చంద్ర నాటకము.

పాత్రోచితజాతీయములుకలది. బహురసవంతము, సుప్రసిద్ధము, ముట్టుగానుండు లాగున మరల ముద్రింపఁబడియున్నది.

రు 0 - 6 - 0 స్త్రీలమీఁటించు నాటి హరికథ.

ఇది చాలలోకప్రసిద్ధిని బడసినది. తగుజ్ఞానంద మొసఁగు టీకాక చిందనుకు [illegible] మును గల్గించును. స్త్రీస్వేచ్ఛతగదను నీతింజెప్పును.

రు 0 - 6 - 0 సోమేశ్వరీయము.

భక్తియు నీతియుం గలిగి వివిధ వృత్తములు చిత్రకవిత్వముం గల్గియుండు నాటక ప్రబంధము.

రు 0 - 6 - 0 మాహేంద్రపురాణము.

మాసివాయనములనోముకథ 2 ఆశ్వాసముల ప్రబంధము చక్కనిశైలి.

రు 0 - 6 - 0 అద్భుతోత్తర రామాయణ తృతీయాశ్వాసము.

ఇది 1911 సం B. A. పరీక్షకు టెక్ట్సుగా విధించఁబడెను. ప్రత్యేకోపాఖ్యానము

రు 0 - 6 - 0 వేమనయోగి చరిత్రము.

నడుమనడుమ కథాసందర్భపు పటములువేయుచు తేటతెలుగున వ్రాయఁబడియున్న వచనకావ్యము. వింతకథ తెలికగనున్నది.

రు 0 - 5 - 0 700 యుక్తిలెక్కలుగల 'అంకజ్యోత్స్న' (బహుప్రసిద్ధమైనవి.)

రు 0 - 5 - 0 మెట్రిక్యులేషన్ పరీక్ష లెక్కలపుస్తకము (48 ఎగ్జామినేషన్ పేపరున్నవి)

రు 0 - 3 - 0 అజ్ఞానధ్వంసిని (మాతాపిత్రాది వర్ణనదేవప్రార్థనయును గలపద్యకావ్యము. ఇదిబాలురు నిత్య పారాయణము చేయుదురేని వాండ్రయజ్ఞానము నుధ్వంసమేచేయును.)

రు 0 - 3 - 0 చెన్నపురిరాజధాని భూగోళము (జిల్లాలమాప్పునకు దర్పణమాగి.)

రు 0 - 2 - 0 సౌఖ్యవిషయగుచ్ఛము (మున్ను ప్రసిద్ధిఁజెందిన సంగ్రహాపుస్తకముకను.)

రు 0 - 2 - 0 చిన్నతరగతుల లెక్కల పుస్తకము.

రు 0 - 2 - 0 అక్షరాభ్యాసము (అక్షరములకి గుణితములు అనాయాసముగాను వేగముగాను వ్రాపీలయినది.)

రు 0 - 2 - 0 ముక్తికాంతామణీ శతకము (గ్రంథకర్త దీనిని మాతృస్తవము జగన్మాతృస్తవమునుగాఁజెప్పియున్నాఁడు. కొన్ని పద్యములుద్వైగ్యభక్తియు స్నితియుంగలది లోకోక్తులుచాలఁగల 108 మత్తేభశార్దూలవిక్రీడిత వృత్తములును 20 సంస్కృతపార్థనా శ్లోకములుగలవు.

రు 0 - 2 - 0 సర్వమతభక్తానుకూల కీర్తనావళి (బ్రహ్మసమాజము వారికిని మిగుల నుపయుక్తము) (ఎంతోచక్కని వింతమట్లుంకలది.)

రు 0 - 1 - 0 కీర్తనలు, హారతులు, పాటలు (తటాలున పాడుకొనఁగల షోడశాంతరములు గలది.

రు 0 - 1 - 0 మనోహర సోమేశ్వరశతకము (108 పసందైన సీసపద్యములుగలది.)

రు 0 - 1 - 0 పూర్వకర్మ శతకము (రామాయణ భారతాది గ్రంథాంశములుగలది.) 108 చంపకోత్పలమాలలు.)

రు 0 - 1 - 0 జార్జిప్రభు పట్టాభిషేకము (వివిధవృత్తవిలసితము.)

ఇందేయొకటికాని యే కొన్నిటినైనం జేర్చికాని విరివిగనొకమారె కొనువారికి కమీషన్ విరివిగనీయఁబడును. అదిరకములను బట్టి భేదపడియుండుంగాన వ్రాసి తెలిసికోనగును.